# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 308, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -12 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## దేశంలోనే తొలి అర్బన్ రోప్ వే... వారణాసిలో ట్రయల్ రన్ ప్రారంభం



- రూ.807 కోట్లతో రోప్ వే ప్రాజెక్టు
- 3.75 కిలోమీటర్ల దూరం 15 నిమిషాల్లో ప్రయాణం
- రోజుకు 16 గంటలు సేవలు అందించేలా డిజైన్

## నితిన్ గడ్కరీతో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ



- ఢిల్లీలో కేంద్ర మంత్రితో సమావేశం
- రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ అంశాలపై చర్చ
- కోమటిరెడ్డి వెంట ఎంపీలు వంశీకృష్ణ, కిరణ్ కుమార్ రెడ్డి, రఘురామరెడ్డి

**న్యూఢిల్లీ,:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీలో భేటీ

## మారిషస్ అధ్యక్షుడికి గంగాజలాన్ని అందజేసిన ప్రధాని మోదీ



- మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకూల్ తో ప్రధాని మోదీ భేటీ
- మారిషస్ 57వ జాతీయ దినోత్సవానికి ప్రధాని గౌరవ అతిథిగా హాజరు

**న్యూఢిల్లీ,:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మారిషస్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా

## ఇసుక రవాణా కోసం కృష్ణా నదిలో ఏకంగా రోడ్డు వేసిన మాఫియా



- నారాయణపేట జిల్లాలో ఇసుక అక్రమ రవాణా
- రాత్రిపూట ఇసుక తవ్వి కర్ణాటకకు తరలింపు
- గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న దందా

హైదరాబాద్, : తెలంగాణలోని నారాయణపేట జిల్లాలో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది.

# వరంగల్ లో కేసీఆర్ సభ....

## అదునుచూసి రంగంలోకి గులాబీ బాస్..!

- ఎమ్మెల్సీ ఎన్నికల ఓటమిపై రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు
- ఇచ్చిన హామీలను అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ ది
- గోదావరి జలాలను ఏపీకి తరలిస్తామంటే బీఆర్ఎస్ అడ్డుకుంది
- 27వ తేదీన వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ



హైదరాబాద్, : 27వ తేదీన వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహిస్తామని మాజీమంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నిన్న రాత్రి హరిత కాకతీయలో మీడియాతో మాట్లాడిన ఆయన వరంగల్ కు

## ఆర్ఆర్ఆర్‌పై నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు



- అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని గడ్కరీ హామీ ఇచ్చారన్న మంత్రి
- అన్ని క్లియరెన్స్ లు వచ్చాక నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతానని చెప్పారని వెల్లడి
- హైదరాబాద్-మచిలీపట్నం రహదారి కోసం రెండు ప్యాకేజీలుగా టెండర్లు పిలుస్తున్నట్లు వెల్లడి

**హైదరాబాద్, :** రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

## ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ..!



- అన్నదాతల సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం
- 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు
- సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్..

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నది.. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడు.

## మాటలు జాగ్రత్త..

### కేంద్ర మంత్రిపై తమిళనాడు సీఎం ఆగ్రహం



వివరాలు 2లో..

- తమిళులను అవమానిస్తున్నారంటూ మండిపడ్డ స్టాలిన్
- తమిళనాడులో ఎన్ఈపీని అమలు చేసేదేలేదని తేల్చిచెప్పిన సీఎం
- లోక్ సభలో డీఎంకే ఎంపీలపై మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వివాదాస్పద వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,:** కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత ధర్మేంద్ర ప్రధాన్ పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా మండిపడ్డారు. 'మాటలు జాగ్రత్త' అంటూ హెచ్చరించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరనేది చూడం: సీఎం చంద్రబాబు

## అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం

- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం పెరగడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోణ
- తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావులేదు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని వెల్లడి మహిళా భద్రతకు శక్తి యాప్ రూపకల్పన చేశామని వివరణ



**అమరావతి,:** రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో శాంతిభద్రతల అంశంపై ఆయన ప్రసంగించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ఆడబిడ్డల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మంగళగిరిలో వాకర్స్ కు లోకేష్ గుడ్ న్యూస్..

- మంగళగిరి ఎకో పార్కులో ఇక ప్రవేశం రుసుం ఉండదన్న లోకేశ్
- ఎన్నికల వేళ వాకర్స్ కు ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటున్నానని వెల్లడి
- అందుకోసం తన వ్యక్తిగత నిధులు చెల్లించినట్టు వివరణ



వివరాలు 2లో..

మంగళగిరి ఎకో పార్కులో మార్నింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5లక్షలరూపాయలను తన వ్యక్తిగత నిధులనుంచి చెల్లించినట్లు తెలిపారు

**అమరావతి,:** ఏపీలో గత ఎన్నికల్లో గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం నుంచితొలిసారిగెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టిన మంత్రి నారా లోకేష్.. దీన్ని తన కంచుకోటగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే మంగళగిరి ప్రజల కోసం రెగ్యులర్ గా ప్రజాదర్బార్లు నిర్వహిస్తున్న నారా లోకేష్.. స్థానికంగా పలు సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నారు. ఇదే క్రమంలో స్థానిక వాకర్లు తమకు నియోజకవర్గంలోని ఎకో పార్క్ లో ఉచితంగా నడిచేందుకు వీలు కల్పించాలని లోకేష్ ను కోరారు. దీనిపై స్పందించిన నారా లోకేష్ అటవీ శాఖ పరిధిలో ఉన్న మంగళగిరి ఎకో పార్క్ లో ఉచితంగా వాకర్స్ కు ఎంట్రీ కల్పించడం సాధ్యం కాదని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. దీంతో తానే స్వయంగా వీరి ఎంట్రీ ఫీజు చెల్లించి వాకింగ్ చేసుకునే సదుపాయం కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇవాళ లోకేష్

## 2028 నాటికి అమరావతి పూర్తవుతుంది: అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటన



- ఏపీ అసెంబ్లి సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రశ్న
- సమాధానమిచ్చిన మంత్రి నారాయణ
- రాజధాని నిర్మాణానికి రూ.64,721 కోట్ల వ్యయం అవుతుందని వివరణ

**అమరావతి,:** ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ రాజధాని అమరావతి నిర్మాణంపై

## మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి



- ఏపీలో ఆందోళనల బాటపడుతున్న అంగన్వాడీలు
- అంగన్వాడీల తరపున గళం వినిపించిన షర్మిల
- అంగన్వాడీల డిమాండ్లు న్యాయబద్ధమైనవని స్పష్టీకరణ

**అమరావతి,:** అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 12 - మార్చి - 2025

# దేశంలోనే తొలి అర్బన్ రోప్ వే...
# వారణాసిలో ట్రయల్ రన్ ప్రారంభం

**న్యూఢిల్లీ,:** రోప్ వే అనగానే మనకు గుర్తొచ్చేది ఎక్కువగా హిల్ స్టేషన్లే. పర్వత ప్రాంతాల్లో సులువుగా రవాణా చేసేందుకు రోప్ వేలను ఉపయోగిస్తుంటారు. రోప్ వేల ఏర్పాటు, నిర్వహణ కష్టసాధ్యమైన పని. అదే జనావాస ప్రాంతాల్లో రోప్ వేలను ఏర్పాటు చేయడం అంటే కత్తిమీద సాము లాంటిది. తాజాగా, ఉత్తరప్రదేశ్ లోని వారణాసి నగరంలో అర్బన్ రోప్ వేలను ఏర్పాటు చేశారు. కొన్ని రోజుల కిందట ఈ రోప్ వే ట్రయల్ రన్ ను ప్రారంభించారు. మూడు నెలల పాటు ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నారు. ఇది అమల్లోకి వస్తే వారణాసి నగరంలో రోడ్డు రవాణాకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడనుంది. రద్దీని తగ్గించి, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచుతుందని అధికారులు తెలిపారు. దీనిపై నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్ మెంట్ లిమిటెడ్ (ఎన్ హెచ్ఎల్ఎంఎల్) ప్రాజెక్ట్ డైరెక్టర్ పూజా మిశ్రా స్పందించారు. ఇది రూ.807 కోట్ల విలువైన ప్రాజెక్టు అని వెల్లడించారు. నగర రవాణాను మెరుగుపర్చడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీని కూడా తగ్గిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కాంట్, రథ్ యాత్ర ప్రాంతాల మధ్యన 3.75 కిలోమీటర్ల దూరానికి ఒక గండోలా (రోప్ వే తొట్టె)ను తిప్పుతున్నామని వివరించారు. 15 నిమిషాల్లో గమ్యం చేరుకోవచ్చని తెలిపారు. రానున్న రోజుల్లో ట్రయల్ రన్ లో భాగంగా మరిన్ని గండోలాలు తిప్పుతామని వెల్లడించారు. ఇప్పటికే రోప్ వే ట్రాన్స్ పోర్టు కోసం కాంట్, విద్యాపీఠ్, రథ్ యాత్ర వద్ద స్టేషన్లు నిర్మించారు. ఎస్కలేటర్లు, లిఫ్టులు, వీల్ చెయిర్ ర్యాంపులు, రెస్ట్ రూములు, పార్కింగ్ ఏరియాలు, ఫుడ్ కోర్టులు, కేఫ్ లు, దుకాణాలు కూడా ఈ స్టేషన్లలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ రోప్ వే రవాణా వ్యవస్థలో భాగంగా 150 ట్రాలీ కార్లను వినియోగించనున్నారు. ఇవి నేలకు 45 నుంచి 50 మీటర్ల ఎత్తులో బలమైన కేబుల్స్ ఆధారంగా ప్రయాణించనున్నాయి. ఒక్కో ట్రాలీ కార్ లో 10 మంది ప్రయాణికులు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. రోజుకు 16 గంటల పాటు సేవలు అందించేలా ఈ రోప్ వే వ్యవస్థకు రూపకల్పన చేస్తున్నారు.

## నితిన్ గడ్కరీతో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ

న్యూఢిల్లీ,: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీలో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ భేటీలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురామరెడ్డి ఉన్నారు.

గురుకులాల నిధుల కేటాయింపుపై కాంగ్రెస్ ఎంపీల హర్షం

తెలంగాణలోని 55 సమీకృత గురుకులాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు కేటాయించింది. ఈ నిధుల కేటాయింపుపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, రామసహాయం రఘురామరెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఒక్కో పాఠశాలకు రూ. 200 కోట్లు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో తొలిసారి అని వారు పేర్కొన్నారు. పేద పిల్లలకు నాలుగో తరగతి నుండి ఇంటర్ వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉచిత విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు రూపకల్పన చేసిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం నుండి తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. నిధుల అంశంపై చర్చించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలిచినా వెళతామని అన్నారు.

## మారిషస్ అధ్యక్షుడికి గంగాజలాన్ని అందజేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మారిషస్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకూల్ తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గోకూల్‌కు అపురూప కానుక ఇచ్చారు. మహాకుంభమేళా నుంచి తీసుకెళ్లిన పవిత్ర గంగాజలాన్ని బహుమతిగా అందజేశారు. గంగాజలంతోపాటు ఇతర బహుమతులు కూడా ఇచ్చారు. అంతకుముందు మారిషస్ ప్రధాని డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గులామ్‌తో మోదీ భేటీ అయ్యారు. కాగా, రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ ప్రధాని మోదీ మారిషస్ చేరుకున్న విషయం తెలిసిందే. రేపు జరిగే మారిషస్ 57వ జాతీయ దినోత్సవానికి ప్రధాని గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కవాతు ఏర్పాటు చేస్తున్నారు. దాంట్లో భారతీయ సైనిక దళాలు పాల్గొంటున్నాయి. భారతీయ నౌకాదళ యుద్ధ విమానంతో పాటు వైమానిక దళానికి చెందిన ఆకాశ గంగా స్కై డైవింగ్ బృందం పాల్గొననుంది. హిందూ మహాసముద్రంలో ఉన్న మారిషస్‌తో భారత్‌కు గాఢమైన బంధం ఉన్నది. ఆఫ్రికా ఖండానికి వెళ్లేందుకు మారిషస్‌ను గేట్‌వేగా భావిస్తారు. హిస్టరీ, జియోగ్రఫీ, కల్చర్ ద్వారా రెండు దేశాలు కనెక్ట్ అయినట్లు మోదీ తెలిపారు. భారతీయ నేవీ, మారిషస్ అధికారుల మధ్య టెక్నికల్ అగ్రిమెంట్ జరగనున్నది. వాణిజ్యం, సీమాంతర ఆర్థిక నేరాలు, చిన్న..మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి వంటి అంశాలపై రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకోనున్నాయి.

## ఇసుక రవాణా కోసం కృష్ణా నదిలో
# ఏకంగా రోడ్డు వేసిన మాఫియా

**హైదరాబాద్, :** తెలంగాణలోని నారాయణపేట జిల్లాలో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. రాత్రి పూట ఇసుక తవ్వుతూ దానిని కర్ణాటకకు తరలించేందుకు ఏకంగా రాత్రికిరాత్రే కృష్ణానదిలో ఓ రోడ్డు నిర్మించింది. కోట్లాది రూపాయల ఈ దందా నిరాటంకంగా సాగిపోతోంది. నదిలో ఎనిమిది కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించి మరీ ఇసుకను తరలిస్తున్నా అధికారులు మాత్రం అటువైపు తొంగిచూడడం లేదు. నారాయణపేట జిల్లాలోని కృష్ణా మండలంలో కృష్ణా నది తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. నదికి ఇటువైపు కృష్ణా, వాసునగర్, ముడుమాల్, పస్పుల, అంకెన్‌పల్లి, టైరోడ్ ప్రాంతాలు ఉండగా.. అవతలివైపు కర్ణాటక రాష్ట్రానికి చెందిన గంజిపల్లి, దేవసూగూరు, కొర్తికొండ, ఆత్కూరు గ్రామాలు ఉన్నాయి. తెలంగాణలోని టైరోడ్డు సమీపంలో కృష్ణా నదిలో ఇసుక అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయి. నదిలో నీళ్లు లేకపోవడంతో టైరోడ్డు నుంచి కర్ణాటక వైపు వెళ్లేందుకు అక్రమార్కులు ఏకంగా నదిలోనే మట్టిరోడ్డు నిర్మించారు. అక్కడక్కడా స్వల్పంగా నీటి ప్రవాహం ఉండడంతో చిన్న చిన్న తూములు ఏర్పాటు చేసి మరీ రోడ్డేశారు. సుమారు 8 కిలోమీటర్ల మేర రోడ్డు వేసి రాత్రిపూట టిప్పర్లతో యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక తవ్వకాల కారణంగా నదిలో ఎక్కడ చూసినా గోతులే కనిపిస్తున్నాయి. నది ఒడ్డున పెద్ద సంఖ్యలో ఇసుక డంపులు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. నదిలో రోడ్డు నిర్మించి మరీ ఇసుక తరలిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఈ వ్యవహారంలో ఓ రాజకీయ నాయకుడి ప్రమేయం ఉందని, అందువల్లే అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ఆర్ఆర్ఆర్‌పై నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు



**హైదరాబాద్, :** రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గడ్కరీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంగారెడ్డి-భువనగిరి-చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. దాదాపు 95 శాతం భూసేకరణ కూడా పూర్తయిందని, రూ. 1000 కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారని తెలిపారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీ ఆదేశించినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతోందని, దీంతో గుడిమల్కాపూర్ నుంచి విజయవాడకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పివాలని అధికారులకు గడ్కరీ ఆదేశాలు లజారీ చేశారని వెల్లడించారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

## ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ..!



హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నది.. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తల్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనంలో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చింది. ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ! అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# వరంగల్ లో కేసీఆర్ సభ....



**హైదరాబాద్, :** 27వ తేదీన వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహిస్తామని మాజీమంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నిన్న రాత్రి హరిత కాకతీయలో మీడియాతో మాట్లాడిన ఆయన వరంగల్ కు బిఆర్ఎస్ కు విడదీయరాని బంధం ఉందని, బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించడానికి వరంగల్లో రెండు స్థలాలను చూసామని, త్వరలోనే ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. కే చంద్రశేఖర్ రావు ప్రారంభించిన పథకాలు దేశానికి దిక్సూచిగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం కూడా మార్గదర్శకంగా తీసుకుందని ఆయన పేర్కొన్నారు. రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అపసోపాలు పడుతోందని ప్రస్తుతం సమర్థుడు ఎవరో అసమర్థుడు ఎవరో ప్రజలకు అర్థమైందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గొంతుక అని పేర్కొన్న ఆయన, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రేవంత్ రెడ్డిపై ప్రజల అభిప్రాయం అర్థమైంది అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటమిపై రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ ది అయితే హామీ ఇవ్వకపోయినా ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్ సర్కార్ ది అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ని తుక్కుతుక్కు ఓడించారని, భవిష్యత్తు ఎన్నికలలోను కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలు కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ఓటమి రేవంత్ రెడ్డి పనితీరుకు రెఫరెండం అన్నారు. వారిది కురచ బుద్ధి డీకే అరుణ, ఈటెల రాజేందర్ ను మీరే గెలిపించారా? అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. మోడీ మంచోడని, కిషన్ రెడ్డి చెడ్డవాడని రేవంత్ రెడ్డి అంటున్నారని రాహుల్ గాంధీ కూడా చెడ్డవాడేనా చెప్పాలని రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. తాను పొడుగరిగా పుట్టడం తన తప్పు కాదని, దాని గురించి కూడా భట్టి విక్రమార్క సీఎం మాట్లాడితే అది వారి కురచ బుద్ధికి నిదర్శనం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సహా ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ దే విజయం అని హరీష్ రావు అన్నారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలిస్తామంటే బీఆర్ఎస్ అడ్డుకుందని గుర్తు చేశారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి తన గురువైన చంద్రబాబు నాయుడుకు భయపడుతున్నాడు అని, బిజెపికి చంద్రబాబుని ప్రశ్నించే ధైర్యం లేదని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. వరంగల్ వేదికగా నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. లక్షలాది మందితో రజతోత్సవ సభను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. 14ఏళ్ల ఉద్యమం, 9ఏళ్ల పాలన మేళవింపే రజతోత్సవ సభ అని పేర్కొన్న హరీష్ రావు లక్షలాది మందితో దీనిని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. ఇక వరంగల్లో సభ నిర్వహించాలన్న ప్లాన్ లో బిఆర్ఎస్ ఉండడంతో గులాబీ బాస్ త్వరలో రంగంలోకి దిగబోతున్నాడని పార్టీ శ్రేణులలో చర్చ జరుగుతుంది.

# మాటలు జాగ్రత్త.. కేంద్ర మంత్రిపై తమిళనాడు సీఎం ఆగ్రహం



**న్యూఢిల్లీ,:** కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత ధర్మేంద్ర ప్రధాన్ పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా మండిపడ్డారు. 'మాటలు జాగ్రత్త' అంటూ హెచ్చరించారు. తమిళులను, తమిళ భాషను అవమానిస్తే సహించబోమంటూ ట్వీట్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ తనను తాను రాజులా భావించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగరుగా మాట్లాడుతున్నారని, ఆయనకు క్రమశిక్షణ అవసరమని అన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) పేరుతో హిందీని తమిళులపై రుద్దాలన్న ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేదన్నారు. ఎన్ఈపీని తమిళనాడులో అమలు చేయబోమని తేల్చిచెప్పారు. లోక్ సభలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమిళులను అవమానించారని మండిపడ్డారు. కాగా, లోక్ సభలో డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలు తనను బాధించాయని అన్నారు. ఎన్ఈపీ పాలసీపై మొదటి నుంచి డీఎంకే ఒకేమాటపై ఉందని, ఎన్ఈపీకి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ.. డీఎంకే సభ్యులను కించపరచాలనేది తన ఉద్దేశం కాదని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని చెప్పారు. దీంతో ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయితే, ఈ వివాదం అక్కడితో సమసిపోలేదు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పై ఎంపీ కనిమొళి స్పీకర్ కు ప్రివిలేజ్ మోషన్ అందించారు.

లోక్ సభలో ఏం జరిగిందంటే..

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్ సభలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) కి తమిళనాడు వ్యతిరేకమని, తమపై హిందీని రుద్దవద్దని ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) ఎంపీలు సోమవారం సభలో నినాదాలు చేశారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టి ఆందోళన తెలిపారు. అయితే, ఎంపీల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. డీఎంకే ఎంపీలు అనాగరికులని, నిజాయతీ లేనివారని తమిళ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్ఈపీ పాలసీని తీసుకొచ్చినపుడు తొలుత అంగీకారం తెలిపింది తమిళనాడు ప్రభుత్వమేనని, ఇప్పుడు వారు మాటమారుస్తున్నారని మంత్రి ఆరోపించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరనేది చూడం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



మహిళల రక్షణకు ప్రభుత్వం శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ఆడబిడ్డల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం పెరగడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. ఈ సమస్యను అరికట్టడానికి "ఈగల్" వ్యవస్థను ప్రవేశపెట్టామని, గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గంజాయి సాగు చేసేవారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ రవాణాను అడ్డుకోవడానికి సరిహద్దుల్లో ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో అసభ్యకర రాతలు రాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం దిగజారి, మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని, తీవ్రవాదం అరికట్టడానికి, మత సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల భూములను కాపాడటానికి ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ నిషేధ చట్టాన్ని తీసుకువస్తోందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు భూ మాఫియాకు పాల్పడ్డారని, ప్రభుత్వ, పేదల భూములను కొట్టేశారని ఆయన ఆరోపించారు. నేరాలను అరికట్టడానికి రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లను నెలకొల్పుతున్నామని ఆయన అన్నారు. వివేకా హత్య కేసును గుర్తు చేస్తూ, రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని ఉపేక్షించబోమని చంద్రబాబు స్పష్టం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావులేదని ఆయన తేల్చి చెప్పారు. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత అని, పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామని ఆయన అన్నారు. మహిళా భద్రతకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆపదలో ఉన్న మహిళలు ఫిర్యాదు చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. మహిళల భద్రత విషయంలో పోలీసులు అప్రమత్తంగా లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## మంగళగిరిలో వాకర్స్ కు లోకేష్ గుడ్ న్యూస్..

మొదటి పేజి తరువాయి

దీంతో తానే స్వయంగా వీరి ఎంట్రీ ఫీజు చెల్లించి వాకింగ్ చేసుకునే సదుపాయం కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇవాళ లోకేష్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇందులో తాను ఎన్నికల హామీని ఎలా నిలబెట్టుకుంటున్నానో వివరించారు. మంగళగిరి ఎకోపార్కులో ప్రవేశ రుసుం తొలగించాల్సిందిగా వాకర్స్ మిత్రులు ఎన్నికల సమయంలో తనను కోరారని లోకేష్ తెలిపారు. దీనిపై తాను వారికి మాట ఇచ్చానన్నారు. ఈ విషయమై ఇటీవల అటవీ అధికారులతో మాట్లాడానని, అయితే ఫారెస్టుశాఖ పార్కుల్లో రుసుం వసూలు కేవలం నిర్వహణ కోసమేనని , రాష్ట్రవ్యాప్త పాలసీలో భాగమైనందున తొలగించడం వీలుకాదని చెప్పారన్నారు. కాబట్టి వాకర్స్ మిత్రులకు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళగిరి ఎకో పార్కులో మార్నింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5లక్షలరూపాయలను తన వ్యక్తిగత నిధులనుంచి చెల్లించినట్లు తెలిపారు. ఇకపై మంగళగిరి ప్రాంత వాసులు ఎటువంటి రుసుం లేకుండా ఉదయం 6 గంటల నుంచి 9 గంటలవరకు ఎకో పార్కులో నడక సాగించవచ్చని లోకేష్ వెల్లడించారు.

## 2028 నాటికి అమరావతి పూర్తవుతుంది
## అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటన

**అమరావతి,:** ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ రాజధాని అమరావతి నిర్మాణంపై నేడు అసెంబ్లీలో ప్రకటన చేశారు. బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. అమరావతి నిర్మాణం 2028 నాటికి పూర్తవుతుందని తెలిపారు. రాజధాని నిర్మాణానికి రూ.64,721 కోట్లు ఖర్చవుతుందని వెల్లడించారు. నాడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో అమరావతి రైతులు భూములు ఇచ్చారని... రైతులు 58 రోజుల వ్యవధిలోనే 34 వేల ఎకరాలు ఇచ్చారని వివరించారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడేళ్లలో రైతులకు అప్పగిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. టాప్-5 రాజధానుల్లో ఒకటిగా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. అమరావతిలో ప్రధాన రోడ్లను రెండేళ్లలో పూర్తి చేస్తామని, మూడేళ్లలో ఎల్పీఎస్ రోడ్లు పూర్తి చేస్తామని, మూడేళ్లలో అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాలు పూర్తవుతాయని, ఏడాదిన్నరలో అధికారుల భవనాలు పూర్తి చేస్తామని వివరించారు. గతంలో అమరావతిలో 131 సంస్థలకు 1,277 ఎకరాలు కేటాయించామని... కానీ గత ఐదేళ్లలోని పరిస్థితుల దృష్ట్యా వాటిలోని కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లాయని మంత్రి నారాయణ చెప్పారు.

## మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి

**అమరావతి,:** అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో అంగన్వాడీలు ఆందోళనల బాటపడుతుండడం పట్ల ఆమె స్పందించారు. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని, తమ గోడు వినిపించాలనుకున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. వారి గొంతు నొక్కి, ఆందోళనలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంతృత్వ చేష్టలకు పరాకాష్ఠ అని పేర్కొన్నారు. అంగన్వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

1. అంగన్వాడీల ప్రధాన డిమాండ్లు 2. నెలకు గౌరవ వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. 3. గ్రాట్యూటీ చెల్లింపు హామీని అమలు చేయాలి. 4. మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలి. 5. హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి. 6. పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 7.విధి నిర్వహణలో అంగన్వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు ఇవ్వాలి.

వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు.

## 'పెరిగిన పోలవరం ఖర్చును ఎవరు భరిస్తారు?'



ఢిల్లీ: పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు, బడ్జెట్ లో పోలవరంకు కేటాయించిన నిధులు, పెరిగిన పోలవరం ప్రాజెక్టు ఖర్చు, విద్యారంగం తదితర అంశాలపై వైఎస్సార్‌సీపీ తన గళం వినిపించింది. ఉభయ సభల్లోనూ వైఎస్సార్‌సీపీ ఎంపీలు కొన్ని కీలకాంశాలు లేవనెత్తారు. మంగళవారం)పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఎంపీ గురుమూర్తి. లోక్‌సభలో మాట్లాడుతూ.. 'పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు తగ్గించారు. పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ 194 నుంచి కేవలం 115 టీఎంసీలకే పరిమితమవుతుంది. దీనివల్ల సాగునీరు, తాగు నీటికి , విద్యుత్తు ఉత్పత్తి పైన తీవ్ర ప్రభావం పడుతుంది. ఒరిజినల్ పోలవరం డ్యాం ఎత్తు ప్రకారమే నిర్మించాలి. ఇటీవల బడ్జెట్‌లో పోలవరంకు అరకొరగా రూ. 5936 కోట్లు మాత్రమే కేటాయించారు. పెరిగిన పోలవరం ఖర్చును ఎవరు భరిస్తారు?, పోలవరం సిఈఓ ఆఫీస్ ను ఏపీకి తరలించాలి. ఏపీలో 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుమతులు తీసుకుంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం లేఖతో కడప మెడికల్ కాలేజీ పర్మిషన్ ను ఉపసంహరించారు. మౌలిక వసతులు లేవనే రాష్ట్ర ప్రభుత్వం లేఖతో ..మెడికల్ కాలేజీలకు పర్మిషన్ వెనక్కి తీసుకోవడం చరిత్రలో ఇదే తొలిసారి. 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకూడదు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తారా లేదన్న అంశంపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ఇస్తారా లేదో చెప్పాలి. దుగ్గరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. విభజన చట్టం ప్రకారం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి. ఇప్పటివరకు ఈ హామీని నిలుపుకోకపోవడం ప్రజలను మోసం చేయడమే. అమరావతికి ఇచ్చే 15000 కోట్ల రూపాయలను ఎవరు చెల్లిస్తారు?, అమరావతి అప్పులను ఎవరు చెల్లిస్తారనేది స్పష్టం చేయాలి' అని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు.

### వైఎస్ జగన్ విద్యారంగం అభివృద్ధి కృషి చేశారు

రాజ్యసభలో విద్యాశాఖ పద్దులపై వైఎస్సార్‌సీపీ ఎంపీ గొల్ల బాబురావు మాట్లాడుతూ.. ' వైఎస్ జగన్ హయాంలో ఏపీలో విద్యారంగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. విద్యా దీవెన, విద్యా వసతి దీవెన కింద రూ. 73 వేల కోట్లు రూపాయిలు విద్యార్థుల కోసం ఖర్చు చేశారు. 45 వేల ప్రభుత్వ పాఠశాలలను నందనవనంగా తీర్చిదిద్దారు. దీన్ని చూసి ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేశాయి. కాలేజీ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది కాలేజీలో కేవలం డిగ్రీలు ఇచ్చే సంస్థలుగా మారిపోయాయి. ఎలాంటి నైపుణ్యాలు లేకుండా విద్యార్థులు బయటకు వస్తున్నారు' అని ఎంపీ గొల్ల బాబురావు స్పష్టం చేశారు.

## పసుపు రైతులు అల్లాడుతుంటే.. రేవంత్ సర్కార్ ఏం చేస్తోంది

హైదరాబాద్: పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? అంటూ ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందంటూ నిలదీశారు. మాటలు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదు. క్వింటాలు పసుపుకు 15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు పసుపునకు కనీసం 9 వేలు రాని పరిస్థితి ఉంది. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని కవిత ధ్వజమెత్తారు. "ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమే. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలి. పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదు. పసుపుకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో బండి సంజయ్ చెప్పారు. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలి" అని కవిత డిమాండ? చేశారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## ఏపి ఫార్మా రిజిస్ట్రేషన్ పథకాన్ని రైతు పాసు పుస్తకాల ఖాతాకు విశిష్ట సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయాలి డి.చిన్నప్పయాదవ్ జిల్లారైతుసంఘము అధ్యక్షులు




నార్పల ( జనం రిపోర్టర్ ) : సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో నార్పల మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర జిల్లా రైతు సంఘం అధ్యక్షులుడి. చిన్నప్పయాదవ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి గంగాధర



,రైతుసంఘముమండల కార్యదర్శి లలితమ్మ ఆధ్వర్యంలో ధర్నా.ఏపి ఫార్మా రిజిస్ట్రేషన్ పథకాన్ని రైతు పాసు పుస్తకాల ఖాతాకు విశిష్ట సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయాలని మంగళవారం సీపీఐ నాయకులు తహసిల్దార్ అరుణ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ ,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రైతు పోలము సర్వే నంబర్లకు ఫార్మా రిజిస్ట్రేషన్ పథకమును మొదలుపెట్టి నెల రోజులు అవుతున్న ఇది ఆచరణలో సాధ్యం కాలేదు.కేవలం సర్వే నంబర్ల పైన విశిష్ట నంబర్ సంఖ్యను రిజిస్ట్రేషన్ చేస్తే ఖాతా లో ఉన్న మిగతా సర్వే నెంబర్లు కనుమరుగే అయ్యే అవకాశం ఉంది. గతంలో రీ సర్వే వల్ల తప్పిదాలు జరిగినట్లు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియలు కూడా తప్పిదాలు జరిగే అవకాశం ఉంది. అందుకోసం ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు సూచించాల్సిన విషయాలు ఏమిటంటే ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు అనే నిబంధన లేకుండా అన్ని భూములకు పాసు పుస్తకంలో ఉన్న అన్ని సర్వే నంబర్లకు విశిష్ట నంబర్లను కేటాయించాలి. పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకం, మరియు పంట నష్టపరిహారం, పంటల బీమా పథకాలు,పంట ఋణాలపై వడ్డీరాయితీ,సబ్సీడిపై యంత్ర పరికరాలు,రాయితీ పై సూక్ష్మపోషకాలు,సూక్ష్మసేద్యం పై రాయితీ,పంటఋణాలు,పథకాలు రైతులకు నష్టం కల్గకుండా ఉండే అవకాశం ఉంటుంది.విశిష్ట గుర్తింపు నెంబర్ పాస్ పుస్తకాల్లో ఒక ఒకే సర్వే నెంబరుకు మాత్రమే చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు చెప్పడం జరుగుతున్నది ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వము రైతులకు ఇబ్బందులు లేకుండా శాశ్వతపరిష్కారము చేయవలసిందిగా సీపీఐదిరైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సుధాకర్,వ్యవసాయకార్మికసంఘముమండలకార్యదర్శి పెదపెద్దయ్య,పెద్దక్క,నారాయణప్ప, నారాయణమ్మ, కుళ్ళయమ్మ,సంజీవరాయుడు, అరుణమ్మా,ఇంద్ర,రమాదేవి, భవాని, లక్ష్మి నారాయణ , కిటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుడుమంల తిప్పేస్వామి



మడకశిర ( జనం రిపోర్టర్ ) : ఎమ్మేల్యేలు కోటలో శాసన మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బీద రవిచంద్ర యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి పూలమాలశాలతో సత్కరించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి బీసీల పక్షపాతి సీఎం నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు

## తిప్పడుంపల్లి జెడ్ పి హెచ్ ఎస్ లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు




ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు మండలం తిప్పడం పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులకు చిత్ర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజేంద్రప్రసాద్ నోడల్ అధికారి అక్తర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో దేశ సంస్కృతి భాష ఆహారపు అలవాట్లు పరస్పర అవగాహన కొరకు ఏక్ బారత్ ం శ్రేష్ఠ భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా హర్యానా రాష్ట్రంపై విద్యార్థులకు ఆ రాష్ట్రపు ఆహారపు అలవాట్లు సంస్కృతి భాష పై చిత్రలేఖనం పోటీ నిర్వహించి, తెలంగాణ భాష ఆహార పలుమార్లు సంస్కృతిని ఆ రాష్ట్రం విద్యార్థిని తెలుసుకొనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇరు రాష్ట్రాల విద్యార్థులకు రెండు రాష్ట్రాల భాష సంస్కృతి ఆహారపు అలవాట్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వైద్య పరీక్ష కు, హాజరైన,గర్భిణీ స్త్రీలకు, భోజన సదుపాయం కల్పించిన

శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొందలవాడ శివకృష్ణ చౌదరి





నార్పల, ( జనం రిపోర్టర్ ) : 11-03-2025 నార్పల ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణీ స్త్రీలకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బొందలవాడ శివక్రిష్ణచౌదరి ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమేష్, సూరి,సాయి,ముత్తు ,నాగరాజు పాల్గొనడం జరిగింది.

## గ్రామాలలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఏఐకేఎస్ ధర్నా




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఏఐడబ్ల్యూయూ ఆధ్వర్యంలో అమరచింత మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు సర్వ ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి బి వెంకటేష్ ఏఐఏ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 3000 జనాభా కలిగి ఉంది కానీ ఇప్పటివరకు ధర్మపురి గేటు నుండి గ్రామంలోకి వెళ్లడానికి రోడ్డు లేక ప్రజలంతా ఇబ్బందులకు గురవుతున్నారు వర్షాకాలం వస్తే మార్గమధ్యంలో నీళ్లు రోడ్డుపై మోకాళ్ల వరకు వస్తాయి కనుక కాంట్రాక్టర్ వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి ఆర్ఎంబి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు రోడ్డు వేసిన తర్వాత ప్రజలు కు ఆర్టిసి బస్సు వెళ్లే మార్గం చేయాలని కోరారు ధర్మాపురం గ్రామం నుండి చంద్రగట్టు గ్రామానికి వెళ్లే రోడ్డును కూడా మరమ్మతులు చేయాలని అదేవిధంగా గ్రామంలో ఉన్న స్కూలును 7 వ తరగతి వరకు పొడగించాలని మరియు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసి గ్రామంలో స్కూలు నాణ్యత పెంచాలని కోరారు వీధిలైట్లు ఐమాక్స్ లైట్లు వేసి గ్రామంలో ప్రజలకు లైట్లు అందుబాటులోకి తేవాలని మరియు దోమల బెడద లేకుండా చూడాలని రైతులకు భూత్పూర్ రిజర్వాయర్ నుండి పంటలకు నీళ్లు సరపర చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు శంకర్ రాజు మోహన్ మన్యం బాలు రాములు మాసన్న చంద్రయుడు తిరుమలేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడియస్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి....!



శింగనమల మండల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో అంగన్వాడి కేంద్రం పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. 2023లో ఎస్సీ కాలనీలో అంగన్వాడి నిర్మాణం పనులు చేపట్టారు.భవన నిర్మాణానికి రూ.7 లక్షల నిధులు మంజూరు చేశారు. అర్ధాంతరంగా మధ్యలో పనులు నిలిపివేశారు. ప్రస్తుతం చుట్టూ ముళ్ళ చెట్లతో నిండిపోయి శిథిలావస్తా పరిస్థితిలో ఉన్నట్లు పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం నిర్మాణంను పూర్తి చేయాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## బాపట్ల జిల్లాలోని నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ లతో నిఘా

**అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్న బాపట్ల జిల్లా పోలీసులు**

**చుందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న స్థావరాన్ని**

**డ్రోన్ ద్వారా గుర్తించిన పోలీస్ అధికారులుపేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి**

**తీసుకున్న పోలీస్ అధికారులు అసాంఘిక కార్యలాపాలకు పాల్పడితే ఉపేక్షించ**

**బోముజిల్లా ఎస్పీ తుషార్ దూడి**



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడానికి నిర్మానుష్యమైన ప్రదేశాలలో నిఘా ఉంచడం కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నారు. డ్రోన్ ల సహాయంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామంలోని మారుమూల ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో చుండూరు ఎస్సై రహిమాన్ వారి సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతం అవడంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని గుర్తించడం కష్టతరంగా మారడంతో ఆ ప్రాంతంలో డ్రోన్ ను ఎగురవేసి దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న వారిని గుర్తించి 10 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## అభివృద్ధి పై పట్టు వీడని పార్లమెంట్ సభ్యుడు....

గత వారం కాజిపేట్ బలార్షా రైల్ కొరకు కృషి చేసి సాధించి ,

ఈ వారం విమానాశ్రయం కొరకు కృషి చేస్తున్న గడ్డం వంశీకృష్ణ....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 11. గడ్డం వంశీ కృష్ణ, మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి రామగుండం విమానాశ్రయం స్థాపనపై కేంద్ర మంత్రితో కీలక చర్చలు జరిపారు. రామగుండం విమానాశ్రయం ప్రాధాన్యత రామగుండం పరిశ్రమల హబ్‌గా ఎదుగుతున్నందున, విమానాశ్రయం ద్వారా వ్యాపార, పరిశ్రమల వృద్ధికి ప్రోత్సాహం లభిస్తుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి లు కేంద్ర మంత్రికి వివరించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, పెట్టుబడులు ఆకర్షించడానికి విమానాశ్రయం కీలకం అని తెలిపారు. కేంద్ర మంత్రితో సమావేశం నిర్వహించారు.కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు ని న్యూఢిల్లీలో కలుసుకుని, రామగుండం విమానాశ్రయం ప్రతిపాదనను ప్రస్తావించారు. తాజా అధ్యయనం చేపట్టాలని కోరారు, తద్వారా సాధ్యాసాధ్యాలపై స్పష్టత వస్తుందని వివరించారు. కేంద్ర మంత్రి సానుకూల స్పందన కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనను సానుకూలంగా స్వీకరించింది. విమానాశ్రయం స్థాపనకు సాధ్యాసాధ్యాలపై త్వరలో అధ్యయనం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ బృందాన్ని పంపించి సమగ్ర పరిశీలన చేయనున్నట్లు వెల్లడించారు.ఎంపి వంశీ కృష్ణ, మంత్రి కొమటిరెడ్డి హామీ ఇస్తూ,రామగుండం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అభివృద్ధి విషయంలో వినుకాడేది లేదని సాధించేవరకు పట్టువిడమని, విమానాశ్రయం సాధ్యమయ్యేలా అన్ని కార్యాచరణలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర స్థాయిలో అవసరమైన మద్దతును ప్రభుత్వం నుంచి అందించేందుకు మంత్రి వెంకటరెడ్డి కూడా ధృఢ సంకల్పంతో ఉన్నారని గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

## ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా.

నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును రద్దు చేయాలి.




వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు దేశవ్యాప్తంగా ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి వ్యతిరేక నిర్ణయాలను తీసుకున్నందుకు నిరసనగా మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు ధర్నా చేయడం జరిగింది. ధర్నా అనంతరం డిమాండ్ల పత్రం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కు అందించారు. దేశవ్యాప్తంగా ఈనెల ఐదు నుంచి 13వ తేదీ వరకు అన్ని జిల్లా కేంద్రాలలో రైతు వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసనలు చేయాలనే పిలుపులో భాగంగా ధర్నా చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య, జిల్లా కన్వీనర్ కే రాజన్న, సిపిఐ టౌన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి వచ్చింది ఇదే సందర్భంగా రైతులు రోడ్ల మీదికి రారు అనే ఉద్దేశంతో రైతులకు వ్యతిరేకమైన మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ చట్టాల వల్ల రైతులకు నష్టం అని తెలిసి దేశవ్యాప్తంగా 13 నెలలకు పైగా ఉద్యమించి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఈ మూడు చట్టాలను రద్దు చేయించుకున్నది. కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ దేశ వ్యాప్తంగా అన్న రైతాంగ సమస్యలను పరిష్కరిస్తానని రైతాంగానికి రాతపూర్వకమైన హామీని ఇచ్చారు. మూడవసారి ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిన వాటిలో వ్యవసాయ మార్కెట్లను కార్పోరేట్లకు ఇచ్చే విధంగా ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం తయారుచేసి నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతులకు హామీని అమలు చేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన అమీలన్నీ అమలు చేయాలని ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా యాసంగి పంటలు సాగునీరు లేక ఎండిపోతున్నాయి. వెంటనే సాగునీరు విడుదల చేయాలని, మిరపకు ధరలు లేక మిరపరైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని మాట్లాడారు. ఈ డిమాండ్లతో ఈరోజు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా ధర్నా లో కార్మిక జిల్లా అధ్యక్షులు గణేష్, రైతు నాయకులు చింతకుంట మురళి, వెంకటయ్య, ఏఐకేఎస్ వెంకటయ్య,చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

## 15 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నాం... రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...



రామగుండ ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 11.వివరాలు, గోదావరిఖని లక్ష్మీ నగర్ లో సింగరేణి సంబంధించిన 15 కోట్ల నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఈ మేరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పనులను ఆయన ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బొందల గడ్డలా మారుతున్న




పారిశ్రామిక ప్రాంతాన్ని ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లతో కలిసి వారి సలహాలతో నగరాన్ని పునర్ నిర్మిస్తున్నామని అన్నారు.అభివృద్ధి విషయంలో ఎక్కడ ఎవరిని ఇబ్బందులు పెట్టడం లేదని అన్నారు. అంతే కాకుండా అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.అలాగే సింగరేణి స్థలాలను ఆక్రమించుకున్న వారి నుంచి భూములను తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించిన ఇప్పటికే డిజైన్ పూర్తి చేశామని, ఇందుకు ప్రజలు వ్యాపారులు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్, ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## అమెరికాలో ఇంటర్న్‌షిప్‌కు విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు..




పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ అడ్వాన్స్డ్ ఫార్మసీ హాస్పిటల్స్‌లలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా%-%డీకు చెందిన 6వ సంవత్సరం విద్యార్థులు ఎస్‌కే. దెహనాజ్, ముషీర అనే ఇద్దరు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ హాస్పిటల్స్‌లలో 4 వారాల అడ్వాన్స్డ్ ఫార్మసీ ప్రాక్టీస్ ఎక్సిపెరిమెంటల్ ట్రైనింగ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని తెలియజేసారు. అంతేకాకుండా ఈ ఇద్దరు విద్యార్థులు వచ్చే మార్చి 21 నుంచి 24వరకు టెన్నెస్సెలోని నాష్‌విల్లేలో అమెరికన్ ఫార్మాసిస్ట్స్ అసోసియేషన్ ఆన్యుల్ కన్వెషన్, ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఓహియోలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లేలో జరగనున్న ఫార్మా%-%డీ సింపోసిజమ్ ఫర్ స్కాలర్‌షిప్ అండ్ క్రియేటివిటీ కాన్ఫరెన్స్‌లో రెండు రీసెర్చ్ పేపర్లు ప్రచురించడానికి వీరికి అనుమతి లభించిందని వెల్లడించారు. అమెరికాలో ఇంటర్న్‌షిప్‌తో పాటు రీసెర్చ్ పేపర్లు ప్రజెంట్ చేయడానికి ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు అభినందించారు.

## ఘనంగా సుఖవాసి సుధీర్ పుట్టినరోజు వేడుకలు..



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సుఖవాసి సుధీర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం డివిసి హాస్పటల్లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. డివిసి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ల జ్యోతిర్మయి కేక్ కట్ చేసి సుఖవాసి సుధీర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సుధీర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం నూతన సీపీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి బిజేపి నేతలు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 11. రామగుండం నూతన కమిషనర్గా,పదవీ బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ని, రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బిజెపి రామగుండం ఇంచార్జ్, కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా కందులసంధ్యారాణి, కమిషనర్ కి,పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు.రామగుండం ప్రాంత అభివృద్ధికి, శాంతి భద్రతల పరిరక్షణకు,సంపూర్ణ సహకారం అందిస్తామని, నగరంలో ప్రజాసమస్యల పరిష్కారంలో,బిజెపి పూర్తి సహకారం అందిస్తుందని కందుల సంధ్యారాణి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి తోట కుమారస్వామి , మండలఅధ్యక్షులు మిట్టపెల్లి సతీష్ కుమార్, గుండబోయిన భూమయ్య, కోడూరి రమేష్, సిలువేరు అంజి పాల్గొని కమిషనర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన.....

### 4 బంగారు పతకాలు,2 వెండి పతకాలు సాధన....

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 11. జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలు 2025లో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన, పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చ్ 9న. పెద్దపల్లి జిల్లాలోని ఎంబీ గార్డెన్స్ లో జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కుంగ్ ఫూ, కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. జాతీయ స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో 4 బంగారు పతకాలు,2 వెండి పతకాలు సాధించారని అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు మూడు బంగారు పథకాలు, కూనారం పాఠశాల విద్యార్థులకు ఒక బంగారు పతకం, మంగపేట పాఠశాల విద్యార్థులకు రెండు వెండి పథకాలు వచ్చాయని తెలిపారు.జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్ , విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులకై పోరాడుదాం.. బాధితులకు భాసటగా నిలుద్దాం ..! మాజీమంత్రి సాకే శైలజనాథ్

### 12న జరిగే,యువత పోరు'ను విజయవంతం చేద్దాం



సింగనమల ( జనం రిపోర్టర్ ) :పేద విద్యార్థుల ఫీజులకై పోరాడుదాం.. బాధితులకు భాసటగా నిలుద్దాం.. జగనన్న ఆదేశాలను పార్టీలోని నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా తీసుకుని కదలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నా. శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధిత విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వెంట బెట్టుకుని అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలిరావాలని కోరుతున్నా. కూటమి ప్రభుత్వం వల్ల ఫీజు రీయంబర్స్ మెంట్ ఆగిపోయి ఇబ్బందులు పడ్డ బాధిత కుటుంబాలు యువత పోరులో పాల్గొనేందుకు కలెక్టర్ కార్యాలయం వద్దకు రావాలని మనవి చేస్తున్నా. ప్రభుత్వంలో కదలిక రావాలంటే మనమంతా ఏకమైన పోరాడక తప్పదు. ప్రభుత్వం నుంచి ఫీజులు విడుదల కావాలంటూ పోరాడటం తప్ప వేరే మార్గం లేదన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నా.. ఫీజుల కోసం చేస్తున్న యువత పోరును విజయవం చేయాలని, చేస్తారని ఆశిస్తూ ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నా...12-03-2025 సమయం:9.30గం స్థలం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం,శింగనమల వైఎస్ఆర్ సీపీ పార్టీకార్యాలయంమాజీమంత్రి సాకే శైలజనాథ్ శింగనమల నియోజవర్గం వైఎస్ఆర్సిపి వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి శింగనమల మండలం వైఎస్ఆర్సిపి

## రభీ రైతులకు అవగాహన కార్యక్రమం.





పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పొన్నూరు మండలంలోని తాళ్లపాలెం , మామిళ్ళపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు సబ్ డివిజన్ ఏడిఏ రామకోటేశ్వరి సిబ్బందితో కలిసి మినుము, పెసర, జొన్న , మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రస్తుతం ఉన్న పరిస్థితులను గురించి రైతులతో చర్చించారు.కీలక దశలో ఉన్న అన్ని పంటలకు నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని నీటి తడిని దగ్గరగా ఇవ్వాలని సూచించారు.పొన్నూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న భూమి ఉన్న రైతులు పిఎం కిసాన్ ఆర్థిక సహాయం పొందుట కొరకు అవసరమైన ఫార్మర్ రిజిస్ట్రేషన్ నంబర్ ని పొందాలని అవగాహన కల్పించారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు లింక్ అయినా ఫోన్ నెంబర్ తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అధికారి డేగల వెంకట్రామయ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది సిహెచ్ భాను రేఖ, సురేష్ బాబు ,గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి.... కామన్ మెనూ డైట్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలి...

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 11. ప్రభుత్వ గురుకులాల లో చదివే బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పెద్దపల్లిలోని రంగంపల్లి లో ఉన్న మహాత్మ జ్యోతిభా పూలే బీసి బాలికల గురుకులాన్ని తనిఖీ చేశారు. బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, గురుకులంలో విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. హాస్టల్ కు విద్యార్థుల కోసం వచ్చే గుడ్లు కూరగాయలు, పండ్లు, బియ్యం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. 2 రోజుల మించి గుడ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు ఫ్రెష్ గుడ్లు



విద్యార్థులకు అందించాలని అన్నారు. బీసి బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ. తరగతి పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు విద్యార్థినులు పూర్తి స్థాయిలో సిద్ధం అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గురుకులంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ద్వారా ప్రతిపాదనలు తయారు చేసి, పనులు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ మణీ దీప్తి, ఉపాధ్యాయినులు విద్యార్థిని, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## 436 రూపాయల ప్రీమియం తో 2 లక్షల బీమా.....

### పి.ఎం.జే.జే.బి.వై పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 11. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా 436 రూపాయల ప్రీమియం తో 2 లక్షల బీమా లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో పి.ఎం.జే.జే.బి.వై పథకం కింద సంబంధిత కుటుంబ సభ్యులకు, రెండు లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద గత 2 సంవత్సరాలలో పెద్దపెల్లి జిల్లా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బ్రాంచ్ ద్వారా 20 మందికి బీమా క్లెయిమ్ సెటిల్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాల వయసు ఉన్నవారు సంవత్సరానికి 436 రూపాయల ప్రీమియం చెల్లించి, పి.ఎం.జే.జే.బి.వై లో చేరవచ్చుని, 55 సంవత్సరాల వయసు వరకు ప్రీమియం రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. బీమా కట్టిన వారు సాధారణంగా 30 రోజుల తరువాత మరణిస్తే , ప్రమాదవశాత్తు 24 గంటల తరువాత మరణిస్తే, దరఖాస్తు చేసుకున్న 5 పని దినాలలో రెండు లక్షల రూపాయల బీమా సొమ్ము అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పీ.ఎం.జే.జే.బి.వై ప్రీమియం చెల్లించిన నూనె రవి గుండెపోటుతో మరణించడంతో అతని సతీమణి నూనె లక్ష్మి కి డెత్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకున్న 5 రోజులలో బీమా సోమ్ము 2 లక్షల రూపాయలు ఈరోజు అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా పీ.ఎం.జే.జే.బి.వై పథకాన్ని వినియోగించుకోవాలని, తప్పనిసరిగా ప్రీమియం చెల్లించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, ఇండియన్ పోస్ట్ పేమెంట్ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్ ,మేనేజర్ మోహన్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నంది లావణ్య బ్రెయిన్ ఆపరేషన్ కు

### 4 లక్షల రూపాయలకు ఎల్ ఓ సి ఇచ్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 11. ఆకేనపల్లి గ్రామం,అంతర్గాం మండలం, పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ నంది లావణ్య గత కొంతకాలంగా బ్రెయిన్ కు సంబంధించిన వ్యాధితో అస్వస్థత కు గురైన నేపథ్యంలో, వైద్య సదుపాయ నిమిత్తం ఖర్చులకు డబ్బులు లేక అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో, స్థానిక నాయకులు ఉమ్మడి మండలాల కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ దృష్టికి ఇట్టి



విషయం గురించి తెలియపరచగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్ ఉన్నత వైద్యులతో మాట్లాడి, నంది లావణ్య కి నాణ్యమైన వైద్యం అందజేయాలని మాట్లాడడం జరిగినది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె సుధాకర్,మాజీ ఎంపీపీ ఉరుమెట్ల రాజలింగం, బరపటి తిరుపతి, ఉప్పులేటి పోచయ్య లు బ్రెయిన్ సర్జరీ వైద్యానికి అయ్యే ఖర్చుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ద్వారా బ్రెయిన్ సర్జరీకి కావాల్సిన అమౌంట్ నాలుగు లక్షల రూపాయలకు ఎల్ఓసి ని ఇప్పించడం జరిగినది. అనారోగ్య బాధితురాలు నంది లావణ్య మాట్లాడుతూ, మానవత్వం మూర్తిభవించిన మహోన్నత వ్యక్తి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ని మనిషి రూపంలో ఉన్న దేవుడు మా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అని హర్షం వ్యక్తం చేయడం జరిగినది

## ఎమ్మార్పీఎస్ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : భీమదేవరపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కడారి ప్రభాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగిందిసీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి వర్గీకరణ చట్టం చేస్తామని ఒకవైపు చెప్తూ వర్గీకరణ లేకుండా పరీక్ష ఫలితాలు విడుదల చెయ్యడమంటే మాదిగలను మోసం చెయ్యడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఫలితాల విడుదలను విరమించుకొని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలి ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియాకాలు నిలుపుదల చెప్పట్టాలని డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద



కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండల్ ముల్కనూర్ అంబెద్కర్ కూడలి వద్ద నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తూ మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆగస్టు 1 నాడు అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీం కోర్టు వర్గీకరణ ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే, వర్గీకరణ చట్టం అమలు తర్వాతే ప్రభుత్వ ఉద్యోగాలు నియామకాలు చేపడుతామని, అలాగే అదే సమయంలో పాత నోటిఫికేషన్లకు ఆర్డినెన్సు తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి,అదే సమయంలో డా.షమింఅక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేసి రిపోర్ట్ తెచ్చుకొని ఇంకా వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలు విడుదల చెయ్యడమంటే ఈ రాష్ట్రంలో మాదిగలను లేకుండా చేసే కుట్రలు జరుగుతాయని తెలియచేయడం జరిగింది. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కడారి ప్రభాస్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాయకులు రేణి కుంట్ల బిక్షపతి మాదిగ, తాళ్లపల్లి ఆశీర్వాదం, బొక్క రాజు,అధ్యక్షురాలు వేర్పుల పాపక్క, వేల్పుల కొమరమ్మ, వేల్పుల లక్ష్మి, నాగిన్ల ఎల్లమ్మ, తదితరులున్నారుగ

## గోదావరిఖని పోచమ్మ గుడిలో తడి బట్ట స్నానం చేసి సవాల్ స్వీకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కౌశిక హరి...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మార్చ్ 11. బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



చందర్, పార్టీ శ్రేణులు వెంటరాగా మొరుమూరు మట్టి విషయంలో జరిగిన కొన్ని పరిణామాలలో భాగంగా,మంగళవారం కార్యకర్తల కోసం, తన అభిమానుల కోసం సవాల్ ని స్వీకరించి, తడి బట్ట స్నానం చేసి పోచమ్మ గుడిలో ప్రమాణం చేశారు. కౌశిక హరి అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మట్టి దందాలో అక్రమాలు బయట పెట్టడం జీర్ణించుకోలేక మట్టి కాంట్రాక్టర్లను పురుమాయించి, అడ్డదిడ్డ మాటలు చెబుతూ లేని పోనీ నిందారోపణలు చేసి, గుడిలో చొస్తారా అని ఆరోపణ చేయడాన్ని సవాల్ గా తీసుకున్న కౌశిక హరి ఎవరు డబ్బులు ఇచ్చారు, ఎవరు మధ్యవర్తిత్వం చేశారు, వారు వచ్చి అసలు నిజాలు బయటపెట్టాలని దానికి ఎంతకైనా సిద్ధమని, అవసరమైతే మళ్లీ ఇదే గుడిలో లేదా, రామాలయంలో లేదా, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చర్చకు సిద్ధమా...? అని ఆయన అన్నారు. బూడిద దందాలో మట్టి దందాలు అక్రమాలు చేయకపోతే ఎందుకు ఆ సమస్యను పరిష్కరించడం లేదని, ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని, మీ చిన్న చిన్న లీడర్లతో అవగాహన రాహిత్యంతో ప్రెస్ మీట్ లు పెట్టించడం కాదు అని ఏదైనా సత్తా ఉంటే మాట మీద నిలబడి ప్రజల ముందు నిరూపించాలని అన్నారు.

## ఉమ్మడి అమరచింత, ఆత్మకూర్ మండలాల్లో పర్యటించిన మక్తల్ ఎమ్మెల్యే

### కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### చంద్ర ఘడ్ లిఫ్టు ఎత్తిపోతల మరమతుల పనుల పరిశీలన

### మస్తీపూర్ లో 70 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ శ్రీహరి



అమరచింత/ ఆత్మకూర్/వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి వనపర్తి జిల్లా మరిచింత, ఆత్మకూరు మ్మడి మండలాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఉదయం పలు అభివృద్ధి



పనుల్లో భాగంగా అమరచింత మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో చంద్రఘడ్ లిఫ్ట్ కార్యాలయంలో మరమత్తు పనులను పరిశీలించారు. లిఫ్ట్ కార్యాలయంలో స్విచ్ బోర్డు మరమతుల కోసం ఇటీవల ఎమ్మెల్యేరూ ,25 లక్షలు మంజూరు చేయగా వాటి మరమతు పనులను పరిశీలించారు. లిఫ్ట్ నుండి వెళ్తున్న సాగు నీటి వివరాలను ఆయకట్టు రైతులతో అడిగి తెలుసుకున్నారు. చంద్రఘడ్ లిఫ్ట్ కు ఉన్న కష్టాలన్ని తొలగించి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి స్తానని రైతులతో ఎమ్మెల్యే అన్నారు. అక్కడ నుండి ఎమ్మెల్యే మస్తిపురం ప్రధాన రహదారి సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల కింద చేపట్టే ఈ రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్రధాని రహదారి గుండా గద్వాల, మక్తల్ నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే నేపథ్యంలో రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేవరకు బైపాస్ లో వాహనాలు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు సూచించారు. అక్కడి నుండి ఎమ్మెల్యే ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 50 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీతా డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం, నాగరాజు గౌడ్, ఉమ్మడి మండలాల తహసిల్దార్లు రవికుమార్, షేక్ చాంద్ భాషా ఎంపీడీవో శ్రీనివాసులు, కమిషనర్ రవిబాబు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పరమేష్ నల్లగొండ శ్రీనివాసులు మనివర్ధన్ రెడ్డి తులసిరాజ్ యాదవ్ మునేప్ప సత్యన్న సీఎం కురుమన్న చంద్రఘడ్ ఆయకట్టు రైతులు జెసిబి ప్రభాకర్ రెడ్డి, నల్లారెడ్డి చిన్న శేఖర్ రెడ్డి పశుల రవి సుధాకర్ శంకర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలీన గ్రామాలపై ఈనెల 12 నుండి గ్రామసభలు. ఎంపీడీవో



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలు పొన్నూరు మున్సిపాలిటీ లోకి విలీనం చేయుటకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల 12 నుండి 18 వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పొన్నూరు ఎంపీడీవో జి చంద్రశేఖర రావు మంగళవారం మీడియాకు తెలిపారు. 12వ తేదీ ఆలూరు,13వ తేదీ చింతలపూడి ,వడ్డీముక్కల ,పెదయిటికంపాడు, 15వ తేదీ కట్టింపూడి ,18వ తేదీ కసుకర్రు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఉదయం 11 గంటలకు గ్రామ సభ నిర్వహిస్తామన్నారు. ఈ గ్రామ సభలలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని మున్సిపాలిటీ విలీనం పై చర్చించి అధికారులకు తమ అభిప్రాయాలు తెలపాలని ఆయన సూచించారు.

## ప్రభుత్వం వెంటనే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3ఫలితాలను నిలిపివేయాలని పుట్ట రవి మాదిగ డిమాండ్




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్ పి ఆధ్వర్యంలో ఈరోజు నిరసన దీక్షలు చేపట్టడం జరిగిందిఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి హామీ ఇచ్చి ఏబిసిడి వర్గీకరణ జరగాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటంలో మాదిగల్లో ఉన్న రాష్ట్రంలో భారీ ఉద్యోగాలనియామకంలో ప్రతి వర్గానికి న్యాయం జరగటానికి అన్ని వర్గాలకు ఈ వర్గీకరణ ఫలాలు అందాలని తెలియజేశారు అదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 మరియు అన్ని రకాల ఉద్యోగాలను ఉద్యోగాల నియామకాలను నిలిపివేయాలని త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తీర్ణ మాదిగలకు రెండు మంత్రి పదవులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలఎమ్మార్పీఎస్ఎంఎస్పీ సీనియర్ నాయకుడు ఆరేపల్లి పవన్ మాదిగ,రాజారపు బిక్షపతి మాదిగ,రేనుకుంట్ల దుర్గ ప్రసాద్ మాదిగ,సాంబరాజు మాదిగ, నమ్మిండ్లసూర్యంమాదిగ,తాళ్ల సంపత్ మాదిగ,బోడ సాంబన్న మాదిగ,నమ్మిండ్ల రమేష్ మాదిగ,నమిండ్ల రాములు మాదిగ,బండారి భీమన్న మాదిగ,మట్టెడ బిక్షపతి మాదిగ,రాజారపు స్మారత్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు

## 74 లక్షలతో జెసిబి కొనుగోలు చేసిన యంత్రాలను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 11. రామగుండం కార్పొరేషన్ లో గతంలో అవసరాలు నిమిత్తం బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని అప్పుల పాలు చేసిందని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఈ మేరకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో 76 లక్షల వ్యయంతో తెప్పించిన రెండు జెసిబి యంత్రాలను, 5 లక్షల వ్యయంతో తెప్పించిన ఎనిమిది ఫాగింగ్ యంత్రాలను ఎమ్మెల్యే జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కార్పొరేషన్ ను అప్పుల పాలు చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉందన్నారు.గత 20 సంవత్సరాలు వేరు ఇప్పుడున్న ఏడాది పరిపాలన వేరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే బాలరాజుని కలిసిన వేలేరుపాడు జనసేన నాయకులు



వేలేరుపాడు (జనం రిపోర్టర్) :మార్చి 14న జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జన సమీకరణ గురించి వేలేరుపాడు మండల జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్ ఆధ్వర్యంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజుని మర్యాద పూర్వకంగా క్యాంపు కార్యాలయం నందు జనసేన ముఖ్య నాయకులతో కలిసి చర్చించడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలోని ప్రతి మండలానికి రెండేసి చొప్పున బస్ లను ఆరోజు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు,, ఈ యొక్క సభకు భారీయెత్తున జనసేన కార్యకర్తలు, నాయకులు, జనసేన వీరామహిళలు హాజరు కావాలని కోరారు, ఈ యొక్క సమావేశం లో జనసేన నాయకులు శివరామ్ ప్రసాద్,భాను, వంశీ,వీరాస్వామి, చంటి, వినోద్, సాయి, వెంకటేశ్వరరావు, శ్రీను, వెంకన్న, మహేష్, పట్టాల సత్తిబాబు, రామ్, లక్ష్మణ్, ప్రశాంత్,అన్వేష్,ప్రవీణ్,సంతోష్, సరియం, రాజేష్, టాగూర్, కుడియం,పందు పోసి రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు

## మార్చి 13న విపత్తులను ఎదుర్కొనేందుకు సమన్వయ సమావేశం.



మొగల్తూరు,మార్చి11. జనం రిపోర్టర్: ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా తీసుకోవల్సిన మాక్ వ్యాయమ చర్యలపై ఈనెల 13న పేరుపాలెంలో 16 శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నరసాపురం ఆర్డీవో దాసిరాజు నిర్వహిస్తారని తహ సీల్దార్ కె.రాజ్ కిషోర్ తెలిపారు. మంగళవారం ఆయన మొగల్తూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ డైరక్టర్ ఆదేశాల మేరకు నోడల్ అధికారి ఆర్డీవో దాసిరాజు ఆధ్వర్యంలో పేరుపాలెం సౌత్ గ్రామంలో గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ నిర్వహించే సమన్వయ సమావేశానికి సూచించిన అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. అలాగే 24న పేరుపాలెం టేబుల్ టాప్ వ్యాయామం, 25న భౌతిక వ్యాయామ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విపత్తుల సమయంలో ఆయా శాఖలు చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రజలను చైతన్య పర్చడం వంటి కార్యక్రమాలపై నిర్వహించే భౌతిక వ్యాయామ కార్యక్ర మానికి తీర గ్రామాల ప్రజలు హాజరు కావాలని తహసీల్దార్ సూచించారు.

## ఎమ్మెల్యేను కలిసిన డీజేఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు...



రామగుండం(జనం రిపోర్టర్) : పెద్దపల్లి మార్చ్ 11.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును పెద్దపల్లి డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజేఎఫ్ ప్రెస్ క్లబ్ గురించి ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ.. డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ కు అన్ని విధాల తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, బొంకూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరును జయప్రదం చేయాలి.

మొగల్తూరు, (జనం రిపోర్టర్) : వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ లో వద్ద నిర్వహించే యువత పోరును జయప్రదం చేయాలని మండల వైసీపీ కన్వినర్ రేవు నారాయణరాజు కోరారు. మంగళవారం మొగల్తూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి వచ్చిన కూ టమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టే యువత పోరు కార్యక్రమంలో నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజ యవంతం చేయాలని నారాయణరాజు కోరారు. ఈసమావేశంలో స్థానిక వైసీపీ నాయకులు కుక్కల కృష్ణమోహన్, పడవల సత్యనారాయణ, బొక్కా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సివిల్ అప్లికేషన్ ఆన్ టాలీ అనే అంశంపై విద్యార్థి అభివృద్ధి కార్యక్రమం



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :కిట్స్ వరంగల్ డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్-యంబిఎ విభాగము వారు కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ వరంగల్ కిట్స్‌డబ్ల్యుబి. టెక్ యంబిఎ. మరియు ఎంటెక్ విద్యార్థుల ప్రయోజనం కోసం అప్లికేషన్ ఆన్ టాలీ అనే అంశంపై విద్యార్థి అభివృద్ధి కార్యక్రమం యస్ డి పి ని క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.యస్ డిపి ముఖ్య అతిథిగా బెంగళూరులోని టాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్,అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ మల్లేశ్వర గుప్తా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ,కిట్స్ వరంగల్ చైర్మన్,కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు,కోశాధికారి పి.నారాయణరెడ్డి మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ,వి.సతీష్ కుమార్, కళాశాల కోసం విద్యార్థుల, అధ్యాపకుల సాంకేతిక యాజమాన్య మెళకువల కోసం యస్ డి పి విజయవంతంగా నిర్వహించడం పట్ల యం బి ఎ అధ్యాపక సమన్వయకర్తల బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి, బెంగళూరు టాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ మల్లేశ్వర గుప్తా మాట్లాడుతూ, ప్రతి వ్యాపార కార్యకలాపాలలో సేవ ఒక అంతర్భాగం, భౌగోళిక సరిహద్దులు అదృశ్యం, వ్యాపారాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం, ఉద్యోగ అవకాశాలు పెరగడం, దేశ ఆర్థిక వృద్ధి మరియు బహుళ రంగాల అభివృద్ధి అనే అంశంలపై వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులను గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజర్లుగా తీర్చిదిద్దేందుకు మరియు మార్చేందుకు ఇది సహాయపడుతుంది. సుస్థిర సాంకేతికత మరియు సుస్థిర నిర్వహణ పరిశ్రమకు రెండు మూల కాంపోనెంట్లు అని ఆయన తెల్చి చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు.ఈ యస్ డి పి విద్యార్థి సమాజంలో వ్యవస్థాపక నైపుణ్యం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలతో గొప్ప సానుకూల విధానాన్ని సృష్టించింది.ఇది నైపుణ్యం ఆధారిత జ్ఞానానికి విలువైన సమాచారం మరియు విద్యార్థుల ప్రయోజనం కోసం ఆదర్శవంతమైన ప్రదర్శన అని సగర్వంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్. పి.సురేందర్,కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్,పిఆర్ ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, వివిధ విభాగాల విభాగాధిపతులు,డీన్ లు, యంబిఎ అధ్యాపకులు,ఎం బిఎ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్.జి.రత్నాకర్,డాక్టర్. సునీత చక్రవర్తి, డా.ఎస్.సారిక, కె. శశాంక్,డా. కె. జైపాల్,కిట్స్ వరంగల్ యొక్క120 మంది యంబిఎ ఎంటెక్ విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.

## అమరచింతలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :అమరచింత పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడైన హిందూ సామ్రాజ్య రెండవ చక్రవర్తి ఛత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతిని అమరచింత పట్టణ హిందూ యువకులు చత్రపతి శివాజీ జయంతి, విగ్రహ కమిటీ సభ్యులు హిందూ ధర్మ సంరక్షణ సమితి సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శంభాజీ మహారాజ్ చిత్రపటంతో అమరచింత పట్టణ ప్రధాన రహదారి గుండా జై బోలో శంబాజీ మహారాజ్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ చౌరస్తానందు హెూం కట్ట దగ్గర శంభాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం చత్రపతి శివాజీ మహారాజ్, తన కుమారుడైన శంభాజీ మహారాజ్ చేసిన కృషి అనిర్వచనీయమని, ఈ ఇద్దరు మొఘల్ ఇస్లాం సామ్రాజ్యాన్ని వీరోచితంగా పోరాడి ఎదుర్కొన్నారని స్వరాజ్యం కోసం తమ ప్రాణాలను అర్పించారని, తనను మగల్ చక్రవర్తి ఔరంగజేబు బంధించిన ,శరీరాన్ని ముక్కలు చేసిన, ప్రాణాల మీదకు వచ్చిన హిందూ ధర్మాన్ని వీడని గొప్ప వీరుడు శంభజి మహారాజు అని తెలిపారు. నేటి హిందూ యువకులు ఆనాటి హిందూ చక్రవర్తుల యొక్క పోరాటాన్ని స్పూర్తిగా తీసుకొని హిందూ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు.

## నిబంధనలు పాటించని వైన్ షాపులను రద్దు చేయాలి....

### బెల్ట్ షాపులు నడిపిస్తున్న వారి పైన చర్యలు తీసుకోవాలి....

### ఎక్సైజ్ సీఐ రామగుండం కి వినతి పత్రం అందించిన సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 11.మంగళవారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిబంధనలు పాటించని వైన్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని, బెల్టు షాపులకు మధ్యల సప్లై చేస్తున్న యాజమాన్యం పైన, గ్రామాలలో, పట్టణాలలో బెల్ట్



షాపులు నడుపుతున్న వారి పైన వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని రామగుండం ఎక్సైజ్ సీఐ మంగమ్మ మేడం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మద్యం పాలసీలు మాత్రం మారడం లేదన్నారు, విచ్చలవిడిగా వైన్ షాపులకు అనుమతులు ఇస్తూ బార్ షాపుల్లో నడిపిస్తున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అన్నారు. మెయిన్ రోడ్డు రహదారిలో పక్కనే వైన్స్ నడుపుతూ పర్మిట్ రూముల పేరు తోటి బార్ షాపులను మరిపించే విధంగా, అన్ని రకాల వంటకాలు స్టాప్ వంటలు చేస్తూ కల్తీహారాన్ని అధిక ధరలకు అమ్ముతున్నారు. సిగ్నల్స్ వద్ద కూడా పార్కింగ్ పెట్టుకుంటూ జనాలకు మహిళలకు తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్న అటు ట్రాఫిక్ వాళ్ళు, అధికారులు, పోలీసోళ్ళు పట్టించుకోవడం లేదు అని అన్నారు.గోదావరిఖని ఎన్టిపిసి రామగుండంలో అంతర్గాం మండలంలో ఇష్టా రాజ్యాంగా వైన్స్ బెల్ట్ షాపులు నడిపిస్తున్నారు. వాటి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే మహిళా సంఘాలతోటి, ప్రజాసంఘాల తోటి ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం అని,అంతర్గా మండలంలో ప్రతి గ్రామములో కిరాణా షాపులు ఎక్కువ శాతం బెల్ట్ షాపులు నడిపిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని,అంతర్గాం మండల కేంద్రంలో ఉన్న వైన్ షాప్ ప్రతి గ్రామములో నడుస్తున్న బెల్ట్ షాపులకు మద్యాన్ని సప్లై చేస్తూ, గ్రామాలలో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తున్నారు, ప్రజలను దోచుకుంటున్నారు.తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు కోడిపుంజుల లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు మార్త రాధ,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరు వైకుంఠం, తూళ్ళ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరును జయప్రదం చేయాలి.



రేపల్లె (జనం రిపోర్టర్) :వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే యువత పోరును జయప్రదం చేయాలని వైసీపీపట్టణ కన్వినర్ కరేటి శేషగిరిరావు బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు కోరారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలను ఫణంగా పెట్టి అది కారంలోకి వచ్చిన కూ టమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టే యువత పోరు కార్యక్రమంలో నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజ యవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో స్థానిక వైసీపీ నాయకులు బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి రేపల్లె రూరల్ మండలం కన్వీనర్ మేడికొండ అనిల్ వైఎస్ఆర్సిపి నాయకులు చిత్రాలు ఓబే ధు చిమటా బాలాజీ నీలా నాంచారయ్య ప్రియా కాదు భాష వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## పదివేల రూపాయలు ఆర్థిక సహాయం నాగులగుడ్డం వెంకటరమణ



సింగనమల మండల పరిధిలో (జనం రిపోర్టర్) :చిన్న జలాలపురం గ్రామం ఎస్సీ కాలనీలో నివాసముంటున్న మల్లె పోగుల చిన్న ఎర్రన్న లక్ష్మక్క వారి కుమారుడు నాగార్జున ఈనెల15,16 తేదీన జరగబోయే పెళ్లికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన నాగలగుడం వెంకట రవణగ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో శుభకార్యానికైనా అశుభకార్యానికైనా తన వంతు ఆర్థిక సహాయం పేద ప్రజలకు అందిస్తూ ప్రజల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి నాగులగుడం వెంకటరమణ అలాంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని పేదవారికి అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించడంలో దేవుని ఆశ ఆయనకి ఉండాలని గ్రామస్తులు తెలిపారు అనంతరం నాగులగుడం వెంకటరమణా మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయడం తనకి ఎంతో సంతోషమని అన్నారు అలానే అతను చేసే సహాయం కొందరిలో అయినా మార్పు రావాలి అన్నారు ఇప్పటివరకు ఎంతోమంది నిరుపేదల కు అనారోగ్యం తో బాధపడే వ్యక్తులకు మరియు పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలవాలన్నదే అతని ధ్యేయమన్నారుఅలానే నూతన వధూవరులను ఆశీర్వదించి భవిష్యత్తులో సుఖసంతోషాలతో పిల్లాపాపలతో నిండు నూరేళ్లు వారి వైవాహక జీవితం ఉండాలని ఆశీర్వదించారుభవిష్యత్తులో పేదవారికి సహాయం చేయడానికి ముందుంటామని తెలిపారు నాగలగుడం వెంకట రాముడు.

## ఆస్థి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి కుళాయి చార్జీల వసూళ్ల



బాపట్ల (జనం రిపోర్టర్) :పురపాలక సంఘం నందు ఆస్థి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు మరియు నీటి కుళాయి చార్జీల వసూళ్ల పురోగతిపై 10 వ సచివాలయము,23 వ వార్డు నందు మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్ వారితో కలిసి పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు.పన్నుల వసూళ్ల విషయంలో అలసత్వం వద్దని అన్నారు.పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు.మొండి బకాయిలను గుర్తించి వాటి వసూళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమీక్షలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ ఉన్నారు.మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల ప్రకారం నిర్వహిస్తున్న 4 సర్వేను పురపాలక సంఘం పరిధిలోని వార్డు నెంబర్ 10 నందు ఈరోజు మధ్యాహ్నం బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి.గ్లోరియా కమిషనర్ జి.రఘునాథరెడ్డి తో కలిసి పరిశీలించారు.ప్రజలు సిబ్బంది అడిగే సమాచారాన్ని తెలియజేసి సర్వేకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని సిబ్బందని ఆదేశించారు.

## మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగాబాధ్యతలు స్వీకరించిన జి వెంకట్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మోమిన్ పెట్ (జనం రిపోర్టర్) : మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్.. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి వెంకట్ మంగళవారం నవాబుపేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. సీఐ వెంకట్ మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు ఎల్లవేళలా వారి సమస్యలు తీర్చే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయన ఆమె ఇచ్చారు. వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడప రాదని అన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ లు తప్పక ధరించాలని ఆయన అన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 23వ తేదీ నుండి జరుగుతున్న సందర్భంగా పరీక్షలు రాసే విద్యార్థులు జాగ్రత్తగా రాకపోకలు నిర్వహించాలని అన్నారు. నవాబుపేట్ పోలీస్ స్టేషన్ ఎస్సై అరుణ్ కుమార్, సిబ్బందిణి కలిసి పోలీస్ స్టేషన్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నవాబుపేట మండల పరిధిలోని ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఎస్సైతో సమావేశం నిర్వహించి సిబ్బందికి సలహాలు సూచనలు సిఐ వెంకట్ ఇచ్చారు.

# ప్రభుత్వ అధికారిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన రౌడీ ముఠా అరెస్ట్..




మెట్‌పల్లి, (జనం రిపోర్టర్) : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, ఇబ్రహింపట్నం మండలాల పరిసర ప్రాంతాలలో గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా, భూమి సెటిల్‌మెంట్ దందాలు చేస్తూ, వారి అక్రమాల పై ఎదురు తిరిగిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీ ముఠా అమాయక ప్రజలు, వ్యాపారాలు, ప్రభుత్వ అధికారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న రౌడీముఠాను మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇబ్రహింపట్నం ఎస్సై, ఏ. అనిల్ లు మంగళవారం అరెస్టు చేశారు.ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అరెస్టు అయిన నిందితుల వివరాలు రెంజర్ల అజయ్( 31),బత్తుల భరత్(36),జెట్టి లక్ష్మణ్(33) లను అరెస్టు చేయగా, రాజేశ్వరరావు పేట గ్రామానికి చెందిన ఎన్నం రమేష్ అనే నిందుతుడు పరారిలో ఉన్నట్లు తెలిపారు. నిందితులు ఒక ముఠాగా ఏర్పడి గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా చేస్తూ, సెటిల్‌మెంట్ దందాలు చేస్తూ, అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవారు. ఎవరైనా వారి మాట వినకపోతే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించేవారు. ఈ విధంగా వచ్చిన డబ్బులను పంచుకుని ఖర్చు చేసుకునేవారని అన్నారు. ముఖ్యంగ ఇందులో బత్తుల భరత్ అనే వ్యక్తి గతంలో వివిధ నేరాలకు పాల్పడగా అతని పై మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ తో పాటు ఇతర కేసుల లో నిందితుడిగా ఉన్నాడని అన్నారు. ఫిబ్రవరి 12న రెంజర్ల అజయ్ అనే నిందుతుడు రాజేశ్వర్‌రాపేట్‌లో అక్రమ మొరం రవాణా చేస్తుండగా, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ లస్మయ్యలు అడ్డుకున్నారని అన్నారు.



వెంటనే అజయ్ ఈ విషయాన్ని ఎన్నం రమేష్‌కు ఫోన్ ద్వారా తెలియజేయగా, రమేష్ అక్కడికి వచ్చి డీఈఈ అరుణోదయ్ కుమార్‌ను దూషించాడని వారి అక్రమ రవాణాను అడ్డుకుంటే డీఈఈ అరుణోదయ్ కుమార్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని రమేష్ బెదిరించడంతో డీఈఈ అరుణోదయ్ కుమార్ భయపడి అక్కడి నుంచి పారిపోయారని అన్నారు. ఆ తర్వాత బత్తుల భరత్ డీఈఈ అరుణోదయ్ కుమార్‌కు ఫోన్ చేసి, కులం పేరుతో దూషించారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని, చంపుతామని బెదిరించి, కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని అన్నారు. ఫిబ్రవరి 15 న జెట్టి లక్ష్మణ్ కూడా డీఈఈ అరుణోదయ్ కుమార్‌కు ఫోన్ చేసి, వెంకట్రావుపేట్ గుట్ట వద్దకు వచ్చి మాట్లాడి సమస్య పరిష్కరించుకోవాలని, లేకపోతే చంపుతామని బెదిరించాడని అన్నారు. దీంతో భయపడిన డీఈఈ అరుణోదయ్ కుమార్ బత్తుల భరత్‌కు ఫోన్ ద్వారా రెండుసార్లు మొత్తం లక్షా పది వేలు పంపించారని, నలుబై వేలు నగదు రూపంలో జెట్టి లక్ష్మణ్‌కు ఇచ్చారని అన్నారు. ఆ తర్వాత కూడా తరుచు వారు డీఈఈ అరుణోదయ్ కుమార్ కు ఫోన్ చేసి మిగతా లక్ష యాభైవేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే చంపుతామని బెదిరింపులకి పాల్పడగా, వారి వేదింపులు తట్టుకోలేక డీఈఈ అరుణోదయ్ కుమార్ మార్చి 06 వ తేదీన ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ అనిల్ కుమార్ కు పిర్యాదు చేయగా నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని అన్నారు. మార్చి 10 రాత్రి ముగ్గురు నిందితులయిన, అజయ్, భరత్, లక్ష్మణ్‌లు గండి హనుమాన్ దేవాలయం సమీపంలో మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇబ్రహింపట్నం ఎస్సై అనిల్ కుమార్ పట్టుకొని వారి వద్ద నుండి రెండు ఫోన్‌లు, ఎనుబై వేల రూపాయల నగదు స్వాధీనపరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపరుచానైనదని అన్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు ఎన్నం రమేష్‌ను అతి త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక, మొరం రవాణా, భూముల సెటిల్‌మెంట్ దందాలకు పాల్పడి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్టు తెలిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోని అట్టి నేరస్తులపై పి.డి. ఆక్ట్ విధించబడునని సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## యువత పోరును జయప్రదం చేయాలి.



మొగల్తూరు, మార్చి 11 జనం రిపోర్టర్: వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ లో వద్ద నిర్వహించే యువత పోరును జయప్రదం చేయాలని మండల వైసీపీ కన్వినర్ రేవు నారాయణరాజు కోరారు. మంగళవారం మొగల్తూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి వచ్చిన కూ టమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టే యువత పోరు కార్యక్రమంలో నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజ యవంతం చేయాలని నారాయణరాజు కోరారు. ఈసమావేశంలో స్థానిక వైసీపీ నాయకులు కుక్కల కృష్ణమోహన్, పడవల సత్యనారాయణ, బొక్కా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలకు విఘాతం లేకుండా గిరిజనేతరులకు పక్కా గృహాలను మంజూరు చేయాలి.

## అసెంబ్లీలో రంపచోడవరం ఎమ్మెల్యే ఎం.శిరీష దేవి ఉద్ఘాటన



రాజవొమ్మంగి,రంపచోడవరం (జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి నియోజకవర్గం సమస్యలపై మాట్లాడుతూ మా నియోజకవర్గంలో దాదాపుగా గిరిజనేతరులు 40 శాతం మంది ఉన్నారన్నారు.1952 నాటికి పూర్వం నియోజకవర్గాలు ఏర్పాటు చేసే సమయానికే గిరిజనేతరులు కూడా మా నియోజకవర్గంలో ఉన్నందున వారికి కూడా పక్క నివాస గృహాలు ఏర్పాటుకు వెసులుబాటును కల్పించాలని శాసనసభ అధ్యక్షులను ఆమె కోరారు.అదేవిధంగా మా ప్రాంతంలో ఎస్సీ కులస్తులు కూడా నిరుపేదలుగానే ఉన్నారని,కొన్ని వందల ఏళ్లుగా గిరిజనులు గిరిజన ఇతరులు మేమందరం అన్నదమ్ముల వలే కలిసి ఉన్నామన్నారు గిరిజన చట్టాలకు ఎటువంటి విఘాతం కలగకుండా గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేసి వారికి కూడా న్యాయం చేయాలని ఆమె కోరారు

## కొర్రపాడు పంచాయతీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అడ్డు అదుపులేని అవినీతి లీలలు

బుక్కరాయసముద్రం (జనం రిపోర్టర్) :మండలం కొర్రపాడు గ్రామపంచాయతీ ఉపాధి హామీలో ఉపాధి సిబ్బంది అవినీతి తారస్థాయికి చేరింది గత 15 రోజుల కింద కొర్రపాడు పంచాయతీలో ఉపాధి హామీపై జరుగుతున్న అవినీతిపై పత్రికలలో వచ్చిన అధికారులు స్పందించకపోవడంతో ఇదే అదునుగా కిందిస్థాయి ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ కొర్రపాడు మరియు రోటరీ పురం గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో 150 నుంచి 200 వరకు వసూల్ చేస్తూ ఉపాధి కూలీలను బెదిరించే ధోరణి వివరిస్తున్నారు ఇదేమని ప్రశ్నిస్తున్న కూలీలకు మీకు డబ్బులు ఇవ్వకపోతే తక్కువ కూలి నమోదు చేస్తామని కూలీలతో చెబుతుండడంతో కూలీలు ఎటు చేయలేక 150 నుంచి 200 రూపాయలు ఒక కూలి సమర్పించుకుంటున్నారు ఇంత జరుగుతున్న అధికారులు ఈ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పై అంత ప్రేమగా ఎందుకు వ్యవహరిస్తున్నారు అధికారులకు తెలియాలిలి

## పెదకాకాని శివాలయములో ఇ-టెండరు, సీల్డ్‌టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు



పెదకాకాని (జనం రిపోర్టర్) :శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం, పెదకాకానికి సంబంధించి 2025-2026 మరియు 2026-2027 ఆర్థిక సంవత్సరములకు సంబంధించి ఇ-టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు మంగళవారము ఉదయం గం.11.00 నుండి కోగంటి సుశీల్‌కుమార్, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానం అమరావతి వారి పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. గత సంవత్సరం పాటలు కంటే అధికంగా ప్రస్తుత సంవత్సరం ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్ తెలిపారు.మొత్తం 26 ఐటములకు గాను 15 ఐటములకు టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పూర్తి అయినట్లు మిగిలిన 11 ఐటముల్కైన తలనీలాలు ప్రోగుచేసుకొను, కొబ్బరికాయలు, పూజసామాగ్రి విక్రయము, బొమ్మలషాపులు, పాదరక్షలు తదితర ల్కైసెన్సు హక్కులకు 19.03.2025 బుధవారము ఉదయం గం. 11.00 నుండి ఆలయ ప్రాంగణములో దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించుట జరుగునని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సదరు పాటలకు సంబంధించిన ల్కైసెన్సు హక్కుల షెడ్యూల్స్‌ను ది.16.03.2025 ఆదివారము నుండి 18.03.2025 మంగళవారము వరకు కార్యాలయ పనివేళలు ఉదయం గం. 9.00 నుండి సాయంత్రం గం.6.00 వరకు పొందవచ్చునని, ది.19.03.2025 బుధవారము ఉదయం గం.10.00 లోపు టెండరు షెడ్యూల్స్‌ను కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు షరతు నిబంధనలకు లోబడి దాఖలు చేయు అవకాశం కలదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. (సం/-గోగినేని లీలాకుమార్)ఉపకమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

## ఆడబిడ్డ పెళ్లికి స్వచ్ఛంద హృదయాల చేయూత..! తోచిన రీతిలో అందిస్తున్న సహాయం

నేడే నిరుపేద కరుణ పెళ్లి...

మిగితాదాతలు ముందుకు రావాలని చంద్రకళ పిలుపు...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 11. నిరుపేద ఆడబిడ్డను ఆదుకునేందుకు పలువురి మానవతామూర్తుల హృదయాలు స్పందిస్తున్నాయి. ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన కరుణ అనే నిరుపేద యువతికి ఇటీవల ఓ యువకుడితో పెళ్లి కుదిరింది. పెళ్లి చేసే స్తోమతలేని ఆ నిరుపేద కుటుంబం ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపోయిన ఆ పెళ్ళికొడుకు, కట్నం తీసుకోకుండా యువతిని పెళ్లి చేసుకోవడానికి స్వచ్ఛందంగా అంగీకరించాడు. కానీ, పుట్టింటి నుంచి ఆడబిడ్డకు తోచినంత పెళ్లి కానుకలు పెట్టి, పదిమందికి పెళ్లి భోజనం పెట్టీ ఘనంగా సాగనంపాలని తల్లిదండ్రులు ఆశపడుతున్నారు. కానీ ఇవన్నీ చేయడానికి చేతిలో చిల్లి గవ్వలేక మానసికంగా కుమిలిపోతున్న తల్లిదండ్రుల దినస్థితిని, శ్రీ సీతారామ సేవాసమితి అధ్యక్షురాలు



గోలివాడ చంద్రకళ తెలుసుకొని స్పందించారు. స్వచ్ఛంద సంఘాలు, దాతల సహకారంతో కరుణకు ఘనంగా పెళ్లి చేసి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం నింపాలని చంద్రకళ ఆకాంక్షించారు. దాతలు సందించాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా చంద్రకళ ఇచ్చిన పిలుపుమేరకు... పలు స్వచ్ఛంద సంఘాలతో పాటు దాతలు పెళ్లికూతురుకు చేయూతనిచ్చేందుకు ముందుకు వస్తున్నారు. ఈ నెల 12న. బుధవారం కరుణ పెళ్లి జరగనుంది.

### స్పందించిన దాతలు...

ఇప్పటికే మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్-పుష్ప దంపతులు 10,000 రూపాయలు పెళ్లి ఖర్చు కింద అందజేయాగా, శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత, లక్ష్మి, బొగెలత, కొండు రమాదేవి, సింగరేణి సంస్థ ఉద్యోగి క్రాంతి కుమార్, ఎన్టీపీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆకుల రాం కిషన్, కరీంనగర్ విజయలక్ష్మి ఫ్రెండ్స్ కిట్టి పార్టీ సభ్యులు, అభయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ వెల్ది కవిత అనంతరాములు, ఫైట్ ఫర్ బెటర్ సొసైటి తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల ఆధ్వర్యంలో మట్టెలు, మంగళ సూత్రాలు, పెళ్లి బట్టలు, ఇతర విలువైన ఫర్నిచర్ సామాగ్రిని అందించారు. ఇదే తరహాలో మంగళవారం కూడా క్వింటాల్ బియ్యం, నూనె, పప్పు దినుసులు తదితర పెళ్లికి అవసరమైన సామాగ్రిని పెళ్లి కూతురు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, అయిత శివకుమార్ పుష్ప, మద్దెల దినేష్, లేనిన్, రమెష్, గౌస్, కంది సుజాత, కొండు రమాదేవి తదితరులు పాల్గొన్నారు. నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి స్పందించి తోచిన రీతిలో సహాయం చేసిన దాతలకు చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీ ఫార్మా రిజిస్ట్రేషన్ పథకాన్ని రైతు పాసు పుస్తకాల ఖాతాకు విశిష్ట సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయాలి




శింగనమల నియోజకవర్గం(జనం రిపోర్టర్) : నార్పల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఏపీ ఫార్మా రిజిస్ట్రేషన్ పథకాన్ని రైతు పాసు పుస్తకాల ఖాతాకు విశిష్ట సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మండల తహసీల్దార్ అరుణ కుమారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, మండల రైతు సంఘం కార్యదర్శి లలితమ్మ, సుధాకర్, రైతు సంఘం కార్యకర్తలు, సిపిఐ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ ,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రైతు పొలము సర్వే నంబర్లకు ఫార్మా




రిజిస్ట్రేషన్(%ూ్రాఖీ=%) పథకమును మొదలుపెట్టి నెల రోజులు అవుతున్నా ఇది ఆచరణలో సాధ్యం కాలేదని, కేవలం సర్వే నంబర్ల పైన విశిష్ట నంబర్ సంఖ్యను రిజిస్ట్రేషన్ చేస్తే ఖాతా లో ఉన్న మిగతా సర్వే నెంబర్లు కనుమరుగే అయ్యే అవకాశం ఉందని తెలిపారు. గతంలో రీ సర్వే వల్ల తప్పిదాలు జరిగినట్లుగానే ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా తప్పిదాలు జరిగే అవకాశం ఉందని, అందుకోసం ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు సూచించాల్సిన విషయాలు ఏమిటంటే ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు అనే నిబంధన లేకుండా అన్ని భూములకు పాసు పుస్తకంలో ఉన్న అన్ని సర్వే నంబర్లకు విశిష్ట నంబర్లను కేటాయించాలని కోరారు. పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకం, మరియు పంట నష్టపరిహారం, పంటల బీమా పథకాలు, పంట ఋణాలపై వడ్డీరాయితీ, సబ్సీడిపై యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మపోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ, పంటఋణాలు, పథకాలు రైతులకు నష్టం కలగకుండా ఉండే అవకాశం ఉంటుందని, విశిష్ట గుర్తింపు నెంబర్ పాస్ పుస్తకాల్లో ఒక ఒకే సర్వే నెంబరుకు మాత్రమే చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు చెప్పడం జరుగుతున్నది. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వము రైతులకు ఇబ్బందులు లేకుండా శాశ్వతపరిష్కారము చేయవలసిందిగా సీపీఐదిరైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## మహా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యతిస్తూన్నా బడ్జెట్




పెదకాకాని(జనం రిపోర్టర్) :పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ మహిళ విభాగం ఆధ్వర్యంలో పత్రిక విలేఖర్ల సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ కార్యదర్శి మల్లినేని రుక్మిణి మాట్లాడుతూ మహాకూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యతిస్తూ బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేసినారు. మహా కూటమి ప్రభుత్వం మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఇప్పటికే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటం ప్రారంభించారని, అలాగే మే నెలలో తల్లికి వందనం కార్యక్రమం క్రింద బడ్జెట్లో నిధులు కేటాయించారని, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్ర సహాయకరాలు, ఆయాలకు గ్రాడ్యుటీ ఇవ్వడానికి నిధులు కేటాయించారని, డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ 10 లక్షల రూపాయలు పెంచారని, డ్రోక్రా మహిళలకు జీవన ఉపాధి మెరుగుపరచుటకు ఒక్కొక్క మహిళలకు 50 వేలు నుంచి 5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఇలాంటి అభివృద్ధి పథకాలతో మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందాలని మహాకూట ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే మహా కూటమి ప్రభుత్వం మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏమి చేయటం లేదని జగన్ విమర్శించటం ఆయనకే చెల్లిందని, జగన్ ప్రభుత్వంలో మహిళలను ఒక సెంటు స్థలం అని నమ్మించి మహిళలను అప్పులుపాలు చేశారని,జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సహాయకురాలు కార్యకర్తలు జీతాలు పెంచుతామని మాట ఇచ్చి మాట తప్పిన వారు, డ్వాక్రా మహిళలకు 10 లక్షల రూపాయల లోపు వడ్డీ లేని రుణం ఇస్తామని చెప్పి మూడు లక్షల రూపాయల లోపే వడ్డీ లేని రుణాలు ఇచ్చారని, పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు పండగ కానుకలు రద్దు చేశారని, జగన్ తన చెల్లికి తల్లికి న్యాయం చేయలేనోడు రాష్ట్రంలోని ఉన్న మహిళల్ని అక్క, చెల్లి అనే అర్హత ఎక్కడిది అని జగన్మోహన్ రెడ్డి నిలదీసినారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం మహిళ నాయకురాలు కర్నాటి ధనలక్ష్మి,, మునవత్ సావిత్రి, బాణావత్ పూర్ణ, లావుడియా తులసి తదితరులు పాల్గొన్నారు.

## సమయాన్ని వృథా చేసుకోవద్దు చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల (జనం రిపోర్టర్) :చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో మల్టి నేషనల్ కంపెనీ ( ఎం ఎన్ సి ) మెగా జాబ్ మేళా (మహిళల) కార్యక్రమాన్ని ప్రారంభించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య”ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు సమాయాన్ని వృథా చేయకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. అనంతరం ఈ జాబ్ మేళాలో ఎంపికైన మహిళలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో



ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, కంపెనీ సిబ్బంది మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టిపిసి 54వ. జాతీయ భద్రతా వారోత్సవాలు ఘనంగా ముగింపు వేడుకలు...




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 11.రామగుండం ఎన్టిపిసి లో 54వ. జాతీయ భద్రతా వారోత్సవాలు ఘనంగా ముగింపు వేడుకలు వేడుకను 2025 మార్చి 11న. రామగుండం ఎన్టిపిసి లో గొప్ప ఉత్సాహంతో నిర్వహించారు. ఈ సంవత్సరం వేడుక యొక్క ఇతివృత్తం, “విక్సిట్ భరత్ కోసం భద్రత, శ్రేయస్సు కీలకమైనది” ఈ కార్యక్రమానికి సానుకూల స్వరాన్ని సెట్ చేసింది, ఇది సాంప్రదాయ దీపం లైటింగ్ వేడుక, ఎన్టిపిసి గీత్ తో ప్రారంభమైంది ఇతర ప్రముఖులు. భద్రతా ప్రతిజ్ఞ మూడు భాషలలో ఇవ్వబడింది, ఇది భద్రతా పద్ధతుల్లో చేరికకు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. డిజిఎం (భద్రత) డి వై బహేకర్ హాజరైనవారికి స్వాగతం పలికారు, అనంతరం ఏ జి ఎం (భద్రత) సుప్రాకాష్ చక్రవర్తి, అతను 2024 లో రామగుండం, తెలంగాణకు భద్రతా నివేదికను సమర్పించాడు. గణనీయమైన భద్రతా అవార్డులను సాధించడంలో వారి మద్దతు కోసం అన్ని వాటాదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భద్రత యొక్క ప్రాముఖ్యతను, భద్రతా సంస్కృతిని పెంచడం యొక్క ప్రాముఖ్యతను ముఖ్రీ కుమార్, రాజేశ్వర్, అంజనా రంజన్ డాష్, అలోక్ కుమార్ త్రిపాఠీలతో సహా పలు మంది ప్రముఖులు వివరించారు. ముఖ్య అతిథి వై గంగాధర్ రెడ్డి భద్రత యొక్క ప్రాముఖ్యతను చారిత్రక ఉదాహరణలకు అనుసంధానించారు, వారి భద్రతా ప్రవర్తనలను మెరుగుపరచమని అందరినీ కోరారు. చందన్ కుమార్ సమంత కూడా ఈ సమావేశాన్ని ఉద్దేశించి, టౌన్షిప్, మొక్కల ప్రాంతాలలో అనుసరించాల్సిన అవసరమైన రహదారి భద్రతా పద్ధతులను ఎత్తిచూపారు. జీరో-యాజమాన్యంలోని కార్యాలయాన్ని నిర్ధారించడానికి భద్రతా నియమాలు, నిబంధనలకు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులను ఆయన కోరారు. సంస్థ,అంతకు మించి బలమైన భద్రతా సంస్కృతిని పెంపొందించడానికి సామూహిక నిబద్ధతను ఈ సంఘటన వివరించారు. 2025 నేషనల్ సేఫ్టీ వీక్ సందర్భంగా జరిగిన వివిధ పోటీలకు ఈ బహుమతిని పంపిణీ చేశారు, మొత్తం 200 బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది, సుమారు 500 మంది సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు వీరిలో కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ వై గంగాధర్ రెడ్డి, కరీంనగర్, తెలంగాణ ప్రభుత్వం, ప్రధాన అతిథిగా పనిచేశారు. ఇతర ముఖ్యమైన హాజరైన వారిలో చందన్ కుమార్ సమంత, ఎడ్ (ఆర్ అండ్ టి), అలోక్ కుమార్ త్రిపాఠి జిఎం (ఓ అండ్ ఎం), రామగుండం, అంజనా రంజన్ డాష్, జిఎమ్ (ఓ అండ్ ఎం), తెలంగాణ ముఖేష్ కుమార్, సీనియర్ కమాండెంట్, సిఐఎస్ఎఫ్, పాఠశాల పిల్లలతో పాటు వివిధ ఏజెన్సీల నుండి అనేక మంది యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాధితులకు మొదటి గంటలో వైద్య సహాయం అందిస్తే ప్రాణాలు కాపాడొచ్చు నందిగామలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయండి

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ప్రభుత్వానికి విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వినతి




ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్) : నందిగామ, మార్చి 11: రహదారి ప్రమాదాలు, అగ్నిప్రమాద ఘటనలు, విషపు గాలుల ప్రభావం వంటి ఘటనలు చోటు చేసుకున్న సమయంలో బాధితులకు మొదటి గంటలో వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. మంగళవారం నాడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆమె మాట్లాడారు. నందిగామ నియోజకవర్గం నేషనల్ హైవే జాతీయ రహదారితో అనుసంధానమై ఉందని, ఈ రహదారులపై నిత్యం ఏదో ఒక ప్రమాద ఘటన చోటు చేసుకుంటుండగా. క్షతగాత్రులు ప్రాణాలు కోల్పోతున్నారు.వందల సంఖ్యలో గాయాల పాలవుతున్నారు. ప్రమాద ఘటనల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు నందిగామలో కమ్యూనిటీ ఆసుపత్రి లో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ద్వారా కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఈ ఓ ఆర్డి ని ఘనంగా సన్మానించిన మేజర్ పంచాయతీ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి




నార్పల(జనం రిపోర్టర్) : శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలోని మేజర్ పంచాయితీ కార్యాలయము నందు గ్రామపంచాయతీ సర్పంచ్ మన్నీల సుప్రియ, మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల మరియు పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మండల ఈవోఆర్డి శైలజా రాణిని ఘనంగా సత్కరించారు. ఈనెల 4, 5 తేదీలలో ఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నుంచి నార్పల మండలంలో ఈఓఆర్డిగా విధులు నిర్వర్తిస్తున్నటువంటి శైలజ రాణి ని విశ్వకర్మ ఆహ్వానించడం జరిగింది. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశంలో మహిళల సాధికారత గురించి




అలాగే మహిళా సర్పంచులను పంచాయతీల వారీగా అభివృద్ధిని అలాగే ఎలా చేయాలో అనే అంశం గురించి తాను ఈ అంతర్జాతీయ దినోత్సవ సమావేశంలో తెలుసుకున్నానని తద్వారా చాలు తెలుసుకున్న విషయాలను పంచాయతీల వారీగా సర్పంచులకు తెలియజేస్తానని తెలిపారు. ఇలాంటి అరుదైన గౌరవం పొందిన వారు మన మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ఈఓఆర్డిని పంచాయతీ సర్పంచు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ పాలకవర్గం తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సత్కార సమావేశానికి పంచాయతీ సిబ్బంది, ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు, వార్డ్ మెంబర్లు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 15.వ ప్రపంచ థాంగ్ -ట దినోత్సవం.



విజయనగరం జిల్లా కొత్తవలస (జనం రిపోర్టర్) : 15.వ ప్రపంచ థాంగ్ -ట దినోత్సవం. 15.వ. థాంగ్ ట. దినోత్సవం సందర్భంగా ఈరోజు స్థానిక. కరాటే. కొత్తవలస. డోజో లో. విజయనగరం జిల్లా థాంగ్ ట. కోచ్. ఎ. లక్ష్మణరావు. ఆధ్వర్యంలో. ఈరోజు. పిల్లలు థాంగ్ ట మార్షల్ ఆర్ట్స్ గేమ్ లో పాల్గొన్నారు. ఈ గేమ్. స్కూల్ గేమ్స్. గవర్నమెంట్ అఫ్ ఇండియా. యూత్ గేమ్స్ లో కూడా ఉంది. తులసిరావు. స్టేట్ కార్యదర్శి.పిల్లలను చదువుతో పాటు ఆటలు మరియు స్పోర్ట్స్ లో కూడా మంచి ప్రతిభ కనబరచాలని తల్లిదండ్రులు పిల్లలకు స్పోర్ట్స్ లోమంచి దారి నడిపిస్తే దేశానికీ పేరు వస్తుంది అని అయన అన్నారు అ

## చించల్పేట్ గ్రామంలో ఘనంగా ఊరడమ్మ ఉత్సవాలు పూజా కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని చించల్పేట్ గ్రామంలో ఊరడమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఊరడమ్మ ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళవారం హాజరయ్యి పూజలు నిర్వహించినారు. ఆయన మాట్లాడుతూఊరడమ్మ మొదటి వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్యనవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలో జరిగిన ఊరడమ్మ మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని, అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఎమ్మెల్యే తో మాజీప్రజాప్రతినిధులు, భక్తులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా నేత సుఖవాసి జన్మదినం సందర్భంగా అన్నదానం..





పొన్నూరు మార్చి 11.జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలు తెదేపా నేత సుఖవాసి సుదీర్ జన్మదినం సందర్భంగా శనివారం ఆయన అభిమానులు పొన్నూరు పట్టణంలోని అనాధ వృద్ధాశ్రమాలలో అన్నసంతర్పణ చేశారు. ఈ సందర్భంగా సుఖవాసి సుధీర్ తెదేపా శ్రేణులతో కలిసి పట్టణంలోని మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిడుబ్రోలు గోతాల స్వామి ఆశ్రమం,కసుకర్రు రోడ్డులోని అమ్మా సేవ నిలయం ,నేతాజీ నగర్ వృద్ధాశ్రమంలో అన్నసంతర్పణం చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పలువురికి పంచిపెట్టారు. సందర్భంగా పట్టణ ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు దీవెనలు అందించారు.

## వల్లాల రాజేందర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : హసన్ పర్తి 66వ డివిజన్ లో గల మహంకాళి దేవాలయం స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం గావిస్తున్న వల్లాల రాజేందర్ పై చర్య తీసుకుని ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేసి వల్లాల రాజేందర్ కు సంబంధించిన ఇంటి పత్రాలను పరిశీలించిన తర్వాతనే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ జిడబ్ల్యూ ఎంసి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ కు వినతిపత్రం ఇవ్వనైనది ఈ కార్యక్రమంలో అనుమాండ్ల విద్యాసాగర్, పిట్టల కుమారస్వామి,పావు శెట్టి శ్రీధర్, దీకొండ బిక్షపతి, పెద్దమ్మ శ్రీనివాస్, జన్ను కిషన్, కేదాసి రాకేష్, దాడి రాజు, వలస జ్ఞానేశ్వర్, సాయి, మేకల హరిశంకర్, మేకల యుగంధర్, మేకల ప్రకాష్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ర్యాలి శ్రీరామ్ శ్రీమతి దివ్య జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు



మార్చి (జనం రిపోర్టర్) :డాక్టర్ . అంబేద్కర్ కోనసీమ జిల్లా కొండుకుదురు గ్రామ వాస్తవ్యులు శ్రీ ర్యాలి శ్రీరామ్ గారు %ఒ% శ్రీమతి దివ్య జ్యోతి గారు తమ వివాహ వార్షికోత్సవాన్ని గొప్ప సదుద్దేశంతో జరుపుకున్నారు. ఈ శుభ సందర్భాన్ని సేవా కార్యక్రమంగా మార్చుతూ, వారి తల్లిదండ్రులు శ్రీమతి గంగా భవాని గారు, శ్రీ శ్రీనివాసరావు గారు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో నలుగురు నిరుపేదలకు భోజనం అందించాలని నిర్ణయించారు.ఈ మంచి కార్యక్రమాన్ని హెూప్స్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సహకారంతో అమలు చేశారు. అందిన భోజనాన్ని పొదిలి కాలేజీ రోడ్డులో తిప్పకు తిరిగే నిరుపేదలకు పంపిణీ చేయడంతో పాటు, నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమానికి పంపించారు.ఈ సేవా కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధ, శ్రీను, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొని తమ సహాయాన్ని అందించారు.శ్రీ ర్యాలి శ్రీరామ్ గారు, శ్రీమతి దివ్య జ్యోతి గారు తమ ప్రత్యేకమైన రోజు ను నిస్వార్థ సేవతో జరుపుకోవడం నిత్య జీవితంలో మానవతా విలువలకు నిలువెత్తు ఉదాహరణ. సేవకే ప్రాధాన్యం అనే ధ్యేయంతో ముందుకు సాగుతున్న వారి సేవా గుణాన్ని అభినందిస్తున్నాం.“సేవకంటే గొప్ప పూజ లేదు %-% ఒక మంచి కార్యక్రమంతో మరికొంతమందికి మేలు చేకూర్చినప్పుడు, ఆ ఆనందం అమూల్యమైనది.”

## గిరిజనేతరుల పక్కా గృహాలు మంజూరుపై అసెంబ్లీలో మాట్లాడిన తీరు అభినందనీయం



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మంగళవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి,ఆమె భర్త నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ ల చిత్రపటానికి రాజవొమ్మంగి గిరిజనునేతరులు భారీ సంఖ్యలో పాల్గొన్ని పాలాభిషేకం నిర్వహించారు ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ గిరిజనేతరులు పట్ల పక్కా గృహాలు మంజూరుపై అసెంబ్లీలో ఆమె మాట్లాడిన తీరు అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో మరిచర్ల శ్రీనివాస్,పెదిరెడ్ల సత్యనారాయణ,జెట్టి మధు శేఖర్,చెక్కా లోవరాజు, అద్దేపల్లి చిన్నారావు,గొల్లపల్లి ప్రసాద్,కర్రీ ముత్యాలు,వెచ్చం లోవరాజు,తదితరులు పాల్గొన్నారు

## చర్మకారులు కు చెప్పులు కుట్టే కార్మికులు కు ఆర్థికంగా చేయూతనిచ్చి రుణ సహాయం అందించాలి



పెదకాకాని దుగ్గిరాల(జనం రిపోర్టర్) :శతాబ్దాల నుండి భారత సమాజానికి నిస్వార్థ చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన వేలాది మంది సామాజిక సేవకులు / రక్షకులు / చర్మకారుల (చెప్పులు కుట్టే కార్మికులు)కు ఆర్థికంగా చేయూతనిచ్చి (రుణ సహాయం అందించి) వారి కుటుంబాల జీవితాలలో వెలుగులు నింపాలని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ చర్మకార పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పిల్లి మాణిక్య రావుకు ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ రోజు సాయంత్రం గుంటూరు నగరంలో గౌ లిడ్కాప్ చైర్మన్ నివాసంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ చిలువూరు గ్రామం మాదిగ పల్లెకు చెందిన కొంతమంది చర్మకారులు / చెప్పులు కుట్టే కార్మికులతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నాగ రాజు మాదిగ మాట్లాడుతూ...దశాబ్దాల నుండి సమాజానికి నిస్వార్థ సేవ చేసి మానవాళికి పాద రక్షలు చేసి రక్షకులుగా నిలబడి ప్రథమ సామాజిక శాస్త్రవేత్తలుగా కీర్తి గడించిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వేలాది మంది పేదల బ్రతుకులు వారి కుటుంబాల స్థితి గతులు అధ్వాన్నంగా ఉన్నాయని వారిని వారి కుటుంబాలను ఆర్థికంగా చేయూతనిచ్చి వారి వారి కుటుంబాల మనుగడకు సామాజిక రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మొదట చిలువూరు ( దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్) గ్రామానికి చెందిన చర్మకారులతో పిల్లి మాణిక్యాలరావు మాట్లాడారు. వారి జీవన స్థితి గతులు, వృత్తి విధానం /నైపుణ్యం గురించి అడిగి తెలుసు కున్నారు. సమకాలీన అవసరాలు / డిమాండ్ మేరకు చర్మకార వృత్తిని అప్డేట్ చేసుకోవాలని అవసరం అయితే ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పించి చర్మకారులను భవిష్యత్ పారిశ్రామికవేత్తలు గా తీర్చి దిద్దడానికి తనవంతు కృషి తప్పకుండా చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కొన్ని దశాబ్దాల నుండి తాము చర్మకార వృత్తిలోనే కొనసాగుతున్నామని ప్రభుత్వం ఆర్థిక చేయూత లేకపోవుట వలన అధునాతన యంత్రాంగం లేకపోవుట వలన గరిష్ట స్థాయిలో చెప్పులు / షూల ఉత్పత్తి చేయలేక పోతున్నామని %ఒ% మెటీరియల్ కాస్ట్ పెరిగి పోవుట వలన ఆశించిన స్థాయిలో చెప్పులు తయారి చేయలేకపోతున్నామని సబ్సిడీ అధికంగా ఉన్న రుణ సదుపాయం కలుగజేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని తద్వారా తమ ఆత్మ గౌరవాన్ని కాపాడి సమాజంలో జీవించే హక్కుకు కల్పించుట ద్వారా సామాజిక భద్రత కలుగ జేయాలని వేడుకున్నారు. రాష్ట్రం లో అన్ని ప్రాంతాలలోనూ చర్మకారుల జీవన విధానం కుటుంబ ఆర్థిక పరిస్థితి ) స్థితి గతులపై అధ్యయనం జరుగుతుందని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సంబంధిత ధ్రువ పత్రాల ఆధారంగా అర్హత కల్గిన వారందరూ రుణ సదుపాయం పొందడానికి అర్హులేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత %ఒ% ఆసక్తి కలిగిన వారందరికీ చేయూతనిచ్చి వారిని భవిష్యత్ లో పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తానని చిలువూరు మాదిగ పల్లెలో చర్మకార వృత్తి చేసిన / కొనసాగిస్తున్న కొన్ని దశాబ్దాల నుండి చర్మకార వృత్తిలో కొనసాగుతున్న వారి గురించి పూర్తి సమాచారం తెలుసుకోవడానికి చిలువూరు గ్రామాన్ని త్వరలో సందర్శిస్తాన్ని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్య క్రమంలో చిత్రపు బాల, చిలువూరు ఉదయ్ దాసు, చిలువూరు శేఖర్ చిలువూరు నిర్మల, మంచికలపూడి రాహేలు,శృంగారపాటి వెంకట్రావు , కొండమూది జయమ్మ, ఎగ్గిడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమ నేత నేటి కలం యోధుల నేతగా..!!






## టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎండి సలీమ్ పాషా..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: శంకర్పల్లి (జనం రిపోర్టర్) :శంకర్పల్లి మండల పరిధిలోని ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక.హాజరైన మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామ్ నారాయణ,శ్రీకాంత్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి సలీమ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శంకర్ పల్లి మండలం పొద్ద టూర్ గ్రామ పరిధిలో గల ప్రగతి రిసార్ట్స్ లో టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మహాసభలు అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎండి సలీమ్ పాషా ఎన్నికయ్యారు.2000 సంవత్సరం నుండి వార్త,నమస్తే తెలంగాణ,సూర్యపత్రికలలో రిపోర్టర్ గా పనిచేసి ప్రస్తుతం మన తెలంగాణ పత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు.యూనియన్ లో రాష్ట్ర,జాతీయ కౌన్సిల్ సభ్యునిగా,సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యునిగా పనిచేశారు.ఉస్మానియా యూనివర్సిటీ బి,ఎల్ఎల్ఎం,కాకతీయ యూనివర్సిటీ నుండి ఎంసిజే పూర్తి చేసిన సలీమ్ పాషా విద్యార్థి ఉద్యమ నేతగా, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. వైజ్ మెన్ లాంటి స్వచ్ఛంద సంస్థలలో సైతం సెంట్రల్ ఇండియా రీజన్ లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉండటంతో సలీమ్ ను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా.....సలీమ్ పాషా

తనను రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్,ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి, మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్కి,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి కి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ కి,ప్రధాన కార్యదర్శి రాం నారాయణ కి,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికవ్వటానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

### అభినందనల వెల్లువ..!!

జిల్లా యూనియన్ నూతన అధ్యక్షుడిగా సలీమ్ పాషా ఎన్నిక పట్ల జిల్లాలోని పలు నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ ల తరుపున శు భాకాంక్షలు తెలిపారు. ఎల్ బి నగర్,మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్,కల్వకుర్తి నియోజకవర్గాల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య, శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి మల్లికార్జున్,జిలానీలు శుభాకాంక్షలు తెలిపారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com